జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 69 | హైదరాబాద్, డిసెంబర్ 28 సోమవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

# రైతులు నచ్చిన పంట వేసుకోవచ్చు..ఎక్కడైనా అమ్ముకోవచ్చు

## కేసీఆర్ యూటర్న్



హైదరాబాద్,డిసెంబర్ 27, ప్రజాపాలన : రాష్ట్రంలో వివిధ రకాల పంటల కొనుగోళ్లు సహా ఇతర సాగు అంశాలపై ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పంటల కొనుగోళ్లు, నియంత్రిత సాగు విధానం, రైతుబంధు అమలు, మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు కొనుగోళ్లు, రైతుబంధు సమితుల బాధ్యతలు, రైతు వేదికల వినియోగం, సకాలంలో విత్తనాలు–ఎరువులు అందుబాటులో ఉంచడం, రైతులకు వ్యవసాయ సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుండి ప్రభుత్వం చేపట్టిన వివిధ రకాల పంటల కొనుగోళ్ల వల్ల చాలా నష్టం జరిగినట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. వరి ధాన్యం, మక్కలు, జొన్నలు, కందులు, శనిగలు, పొద్దు తిరుగుడు పువ్వు, మినుములు తదితర పంటల కొనుగోళ్ల వల్ల ఇప్పటివరకు దాదాపు రూ. 7,500 కోట్ల వరకు నష్టం వచ్చిందని అధికారులు చెప్పారు. రైతుల నుండి మద్దతు ధరకు కొనుగోలు చేసినప్పటికీ ఆ పంటలకు మార్కెట్లో డిమాండ్ లేకపోవడం వల్ల ప్రభుత్వం తక్కువ ధరకు అమ్మాల్సి వస్తున్నది. దీనివల్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు చెప్పారు. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి తలెత్తుతున్నదని వారు అభిప్రాయ పడ్డారు. కేవలం ధాన్యం కొనుగోళ్ల వల్లనే రూ. 3,935 కోట్ల నష్టం వచ్చిందని వివరించారు. మక్కల కొనుగోళ్ల వల్ల రూ. 1547.59 కోట్లు, జొన్నల వల్ల రూ. 52.78 కోట్లు, కందుల వల్ల రూ. 413.48 కోట్లు, ఎర్రజొన్నల వల్ల రూ. 52.47 కోట్లు, మినుముల వల్ల రూ. 9.23 కోట్లు, మిగతా 2లో..



## ప్రభుత్వమిచ్చిన ఇంటిని అమ్మితే కేసు:హరీశ్ రావు

సిద్ధిపేట,డిసెంబర్ 27, ప్రజాపాలన : మనిషికి అతి ముఖ్యమైన ఇల్లు, పెళ్లికి తెలంగాణ ప్రభుత్వం సహాయం చేస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. రెండు పడక గదుల ఇళ్లు పేదవారి కల అని, ఆ కలను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారని వెల్లడించారు. సిద్ధిపేటలోని కేసీఆర్ కాలనీలో మరో 168 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తయ్యింది. వాటికి సంబంధించిన పట్టాలను లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగి ఇల్లు నిర్మించుకున్నా.. కొంత అప్పు అవుతుంది. ఎలాంటి అప్పు లేకుండానే పేదవారికి ఇంటి కలను సీఎం నెరవేరుస్తున్నారని చెప్పారు. అనర్హులు ఇల్లు తీసుకుంటే మరో పేదవాడికి అన్యాయం చేసినట్లేనని పేర్కొన్నారు. తనను విమర్శించిన బీజేపీ కార్యకర్తకు కూడా ఇల్లు వచ్చిందన్నారు. ఎవరైనా ప్రభుత్వమిచ్చిన ఇల్లును విక్రయిస్తేకేసునమోదుచేస్తామని హెచ్చరించారు.

**సిద్ధిపేట చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు**

అంతకుముందు సిద్దిపేట చర్చ్‌లో మంత్రి హరీశ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతి వెళ్లాలని, దీంతో క్రిస్మస్ పర్వదినాన చర్చ్‌కి రాలేకపోయానని చెప్పారు. క్రిస్మస్ మాసంలో మొదటి ఆదివారం కావడంతో ఈరోజు చర్చ్‌కు వచ్చానని చెప్పారు. క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధించిన దయ, కరుణ, ప్రేమ ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలని అన్నారు. మనమంతా సుఖ శాంతులతో జీవించాలంటే క్రీస్తు బోధనలను ఆచరించాలని చెప్పారు. క్రిస్మస్ పండగకు కానుకలు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు.

## ఇండియాలో తొలి వ్యాక్సిన్ ఆక్స్‌ఫర్డ్‌దే!




న్యూఢిల్లీ,డిసెంబర్ 27, ప్రజాపాలన : ఇండియాలో తొలి కరోనా వైరస్ వ్యాక్సిన్ ఆక్స్‌ఫర్డ్‌దే కావచ్చని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే దీని కోసం ప్రస్తుతం యూకే వైపు చూస్తోంది ఇండియా. వచ్చే వారం ఈ వ్యాక్సిన్‌కు యూకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆ దేశం ఓకే చెప్పగానే.. ఇండియాలోనూ ఈ వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి అనుమతిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. మన దేశంలో సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా కొవిషీల్డ్ పేరుతో ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన‌ను తయారు చేస్తోంది. బ్రిటన్‌లో అనుమతి ప్రక్రియ పూర్తవగానే.. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీవో)లోని కొవిడ్–19పై ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఈ వ్యాక్సిన్‌పై సమీక్ష నిర్వహించనుంది. మిగతా 2లో..



## తల తిక్క సీఎం నిర్ణయంతో రైతులు నష్టపోయారు:విజయశాంతి

హైదరాబాద్,డిసెంబర్ 27, ప్రజాపాలన : నియంత్రిత సాగు పిచ్చి నిర్ణయంతో రైతులకు నష్టం జరిగిందని బీజేపీ నేత విజయశాంతి అన్నారు. తల తిక్క ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో రైతులు నష్టపోయారని దుయ్యబట్టారు. రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యులు? అని ప్రశ్నించారు. రైతులు పంటలను ఎక్కడైనా అమ్ముకోవచ్చని అంటున్న కేసీఆర్.. రైతు బంద్ పెట్టి ఎందుకు సతాయించారని విజయశాంతి మండిపడ్డారు. మరోవైపు వ్యవసాయంపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో నియంత్రిత సాగు విధానం రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం నాడు వ్యవసాయం, రైతుబంధు సహా పలు కీలక అంశాలపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇక నుంచి తెలంగాణలో నియంత్రిత సాగు విధానం ఉండబోదని సీఎం స్పష్టం చేశారు. రైతులు తమకు నచ్చిన పంటను సాగు చేసుకోవచ్చునని అన్నారు. మార్కెట్ పరిస్థితులను బట్టి ఏ సీజన్‌లో ఏ పంట వేయాలో రైతులు చర్చించుకోవాలని సీఎం సూచించారు.

## జనవరి 4న వరంగల్‌కి మంత్రి కేటీఆర్



వరంగల్,డిసెంబర్ 27, ప్రజాపాలన : కొత్త ఏడాది జనవరి 4వ తేదీన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల రామారావు వరంగల్ కి రానున్నారు.

మిగతా 2లో..

## అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్న నితీశ్..




పాట్నా,డిసెంబర్ 27, ప్రజాపాలన : జనతాదళ్(యునైటెడ్) పార్టీ అధ్యక్షుడిగా ఆ పార్టీ రాజ్యసభ్య సభ్యుడు ఆర్సీపీ సింగ్ ఎంపికయ్యారు. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ మాజీ అధ్యక్షుడు నితీశ్ కుమార్ 2019లో తిరిగి ఎంపికయ్యారు. అయితే ఆయన పదవీకాలం మూడేళ్లు పూర్తవడంతో ఈ సారి ఆయన తప్పుకున్నారు. సింగ్‌కు ఆ పదవి ఇవ్వాలని సూచించారు. ఆదివారం జరిగిన పార్టీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో దీనిపై చర్చించారు. అనంతరం అధ్యక్ష పదవికి బ్యూరోక్రాట్ అయిన ఆర్సీపీ సింగ్‌ను ప్రతిపాదించారు. పార్టీ సభ్యులందరూ ఆమోదం తెలపడంతో ఆయన అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. మిగతా 2లో..

## అపోలో ఆసుపత్రి నుంచి రజనీకాంత్ డిశ్చార్జి




హైదరాబాద్,డిసెంబర్ 27, ప్రజాపాలన : తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ అనారోగ్యం నుంచి కోలుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. కాసేపట్లో ఆయన చెన్నై వెళ్లనున్నట్లు తెలుస్తున్నది. వారం రోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు ఆయనకు సూచించారు. ఒత్తిడికి గురికాకుండా కొద్దిగా వ్యాయామం చేయాలని చెప్పారు. అన్ని వైద్య పరీక్షల నివేదికలు అందడంతో క్షుణ్ణంగా పరిశీలించి వైద్యులు ఆయనకు ఎలాంటి సమస్య లేదని నిర్ధారించిన అనంతరం డిశ్చార్జి చేశారు. రక్తపోటులో హెచ్చుతగ్గుల కారణంగా శుక్రవారం ఉదయం చికిత్స నిమిత్తం రజనీకాంత్ జూబ్లిహిల్స్ అపోలో ఆసుపత్రిలో చేరారు. మూడురోజుల పాటు వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. రజనీకాంత్ వెంట ఆయన కూతురు ఉండి బాగోగులు చూసింది. రజనీకాంత్‌ను పరామర్శించేందుకు వచ్చిన ఎవరిని ఆసుపత్రి వర్గాలు లోపలికి అనుమతించలేదు. ఆసుపత్రి ఎదుట కొందరు అభిమానులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ అభిమాన నటుడు కోలుకోవాలని ఆకాంక్షించడం కనిపించింది.



# రైతులు నచ్చిన పంట వేసుకోవచ్చు..ఎక్కడైనా అమ్ముకోవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

శనిగల వల్ల రూ.108.07 కోట్లు, పొద్దుతిరుగుడు కొనుగోళ్ల వల్ల రూ.14.25 కోట్ల నష్టం వచ్చినట్లు అధికారులు వివరించారు. ఇలా నికరంగా వచ్చిన నష్టంతోపాటు హమాలీ, ఇతర నిర్వహణా ఖర్చులన్నీ కలుపుకుంటే రూ.7,500 కోట్ల వరకు నష్టం వచ్చినట్లు అధికారులు చెప్పారు."ఈ ఏడాది కరోనా నేపథ్యంలో రైతులు నష్టపోవద్దనే మానవతా దృక్పథంతో ప్రభుత్వం గ్రామాల్లోనే సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి, పంటలను కొనుగోలు చేసింది. ప్రతిసారి అలాగే చేయడం సాధ్యం కాదు. ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు. రైస్ మిల్లరో, దాల్ మిల్లరో కాదు. కొనుగోళ్లు అమ్మకాలు ప్రభుత్వం బాధ్యత కాదు. కాబట్టి వచ్చే ఏడాది నుండి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం సాధ్యపడదు. దేశంలో అమలవుతున్న కొత్త చట్టాలు కూడా రైతులు తమ పంటలను ఎక్కడైనా అమ్ముకోవచ్చని చెబుతున్నాయి. కాబట్టి ప్రభుత్వమే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. అయితే, వ్యవసాయ మార్కెట్లలో అమ్మకాలు, కొనుగోళ్లు సక్రమంగా, పద్ధతి ప్రకారం నిర్వహించాలి. రైతులంతా ఒకేసారి తమ పంటను మార్కెట్ కు తీసుకురాకుండా వంతుల ప్రకారం తీసుకురావాలి. రైతుబంధు సమితులు, మార్కెట్ కమిటీలు, వ్యవసాయ విస్తరణాధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏ గ్రామానికి చెందిన రైతులు ఎప్పుడు మార్కెట్ కు సరుకులు తీసుకు రావాలో నిర్ణయించాలి. దాని ప్రకారం రైతులకు టోకెన్లు ఇవ్వాలి. చెప్పిన రోజు మాత్రమే సరుకును మార్కెట్ కు తీసుకరావడం వల్ల రైతులకు సౌలభ్యంగా ఉంటుంది. ఈ పద్ధతిని పకడ్బందీగా అమలు చేయాలి" అని సమావేశంలో పాల్గొన్న వారంతా ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. "తెలంగాణలో వ్యవసాయం బాగా విస్తరిస్తున్నది. వ్యవసాయశాఖ అనేక పనులు నిర్వహించాల్సి వస్తున్నది. వ్యవసాయ అధికారులపై ఇతర బాధ్యతలు ఎన్నో ఉన్నాయి. రైతులకు ప్రతిఏటా రెండుసార్లు రైతుబంధు పంటసాయం అందించే పనులను వ్యవసాయ అధికారులు చూడాలి. రైతు బీమాను పకడ్బందీగా అమలు చేయాలి. రైతు బీమా కార్యక్రమం ప్రారంభించిన నాడు కేవలం రూ.630 కోట్ల కిస్తీ మాత్రమే చెల్లించాల్సి వచ్చేది. కానీ, చాలామంది రైతులు తమ కుటుంబ సభ్యులందరికీ బీమా వర్తింపజేయాలనే ఉద్దేశంతో తమకున్న భూమిని కుటుంబ సభ్యుల పేర రిజిస్టర్ చేయించారు. దీంతో రైతుల సంఖ్య పెరిగింది. ప్రీమియం దాదాపు రెట్టింపైంది. కిస్తీ ఏడాదికి రూ.1,144 కోట్లు కట్టాల్సి వస్తున్నది. అయినప్పటికీ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించాలనే నిర్ణయించుకుంది. వ్యవసాయ అధికారులే రైతుబీమా పథకం అమలును పర్యవేక్షించాల్సి ఉంది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి. సకాలంలో నాణ్యమైన, కల్తీలేని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందేట్లు చూడాలి. కల్తీలను, నకిలీలను గుర్తించి అరికట్టాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా మరిన్ని పరిశోధనలు జరగాలి. కొత్త వంగడాలను సృష్టించాలి. వ్యవసాయదారులకు ఆధునిక, సాంకేతిక విజ్ఞానాన్ని అందించాలి. వ్యవసాయ విస్తరణ పనులు చేయాల్సి ఉంది. తెలంగాణలో సాగునీటి వసతి పెరిగినందున వ్యవసాయం కూడా బాగా పెరిగింది. వ్యవసాయశాఖ చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయి. ఆ పనులను చిత్తశుద్ధితో పర్యవేక్షించాలి" అని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది."రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల నిర్మాణం జరుగుతున్నది. ఈ రైతువేదికల్లో రైతులు, వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సమావేశం కావాలి. తమ స్థానిక పరిస్థితులు, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఏ పంటలు వేయాలనే విషయంలో అక్కడే నిర్ణయాలు తీసుకోవాలి. మద్దతు ధర వచ్చేందుకు అనువైన వ్యూహం ఎక్కడికక్కడ రూపొందించుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఏ రైతు ఏ పంట వేయాలనే విషయంలో ఇకపై ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు ఇవ్వకపోవడమే మంచిది. నియంత్రిత సాగు విధానం అవసరం లేదు. రైతులు ఏ పంటలు వేయాలనే విషయంలో వారే నిర్ణయం తీసుకోవాలి. పంటను ఎక్కడ అమ్ముకుంటే మంచి ధర వస్తుందో అక్కడే అమ్ముకోవాలి. ఈ విధానం ఉత్తమం" అని సమావేశంలో విస్తృత అభిప్రాయం వ్యక్తమైంది. ఈ సమావేశంలో మంత్రులు కేటీ రామారావు, ఎస్. నిరంజన్ రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ముఖ్య కార్యదర్శి నర్సింగ్ రావు, జనార్దన్ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రవీణ్ రావు, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, ఏడీఏ విజయ్ కుమార్, ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 3న అంబేద్కర్ మాస్టర్ కీ కార్యాలయం ప్రారంభం



చేవెళ్ల,డిసెంబర్ 27, ప్రజాపాలన : చదువుల తల్లి మాత సావిత్రి బాయి జయంతిని పురస్కరించుకుని జనవరి 3 ఆదివారం నాడు చేవెళ్ల మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అంబేద్కర్ మాస్టర్ కీ కార్యాలయం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మీదుగా ప్రారంభించడం జరుగును. అందులో భాగంగా ఈ రోజు ఎమ్మెల్యే యాదయ్యకు ఆహ్వాన పత్రికను దళితరత్న,పూలే, అంబేద్కర్ పురస్కార్ అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్,చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సీనియర్ జర్నలిస్ట్ కడమంచి నారాయణ దాస్,టీఆర్ చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు మద్దెల చింటు, పాత్రికేయులు పడాల శ్రీనివాస్ లు అందించారు.

## జనవరి 4న వరంగల్‌కి మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా కార్పొరేషన్ లోని పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పనులపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ లోని తన క్యాంపు కార్యాలయం అర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో జరుగుతున్నపలు అభివృద్ధి పనులను మంత్రి సమీక్షించారు. ఆయా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏయే పనులు ఎలా చేయాలనే దానిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ గుండా ప్రకాశ్ రావు, ఎమ్మెల్సీ, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, ఇతర అధికారులతో కలిసి ఆయా పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీన హైదరాబాద్ లో మంత్రి కెటిఆర్ తో జరిపిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను, ఆయా పనుల ప్రగతి తీరుని అధికారులతోచర్చించారు. ఉగాది నుంచి వరంగల్ లో ప్రతి ఇంటింటికీ మంచినీటిని ప్రతి రోజూ ఇవ్వాలన్న నిర్ణయంలో భాగంగా 45వేల కొత్త కనెక్షన్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికే ఇచ్చిన కనెక్షన్లు పోను ఇంకా, 24వేల కొత్త కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. వాటికి సరపడా మెన్, మెటీరియల్, ఇతరత్రా మౌలిక అవసరాలన్నీ సిద్ధంగా ఉన్నాయన్నారు. అయితే, స్లం ఏరియాల్లో తప్పనిసరిగా కనెక్షన్లు అందేలా చూడాలన్నారు. రూ.1 కే కనెక్షన్ కింద ప్రతి ఇంటింటికీ నల్లా కనెక్షన్లు, మంచినీరు అందించే విధంగా పైపు లైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఎర్రబెల్లి ఆదేశించారు. మంచినీటి సరఫరా కోసం ఆర్ డబ్ల్యుఎస్ లేదా మిషన్ భగీరథల నుంచి ఉద్యోగులను డిప్యూట్ చేసుకోవాలని సూచించారు. నగరంలో ఇటీవలి వరదలకు కొట్టుకుపోయిన, చెడిపోయిన రోడ్ల మరమ్మతుల కోసం ఆ రోజు తీసుకున్న నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఐటీడిఎ శాఖల ఇంజనీర్లు, రిటైర్డ్ ఇంజనీర్లను డిప్యూట్ చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమృత్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.150 కోట్లు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల నిధుల కింద ఇప్పటి వరకు రూ.170 కోట్లను మనమే వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే, ఒక్క మిషన్ భగీరథ పథకం కిందే గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థలో ఇప్పటి వరకు 1000 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వివరించారు. దేశంలో ఏ నగరానికి లేని విధంగా మంచినీటిని వరంగల్ కి అందచేస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అలాగే మున్సిపాలిటీలోని అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువలు, పారిశుద్ధ్యం, పార్కులు, ప్రణాళికా బద్ధంగా నగర నిర్మాణం, భవిష్యత్ ప్రణాళికలు, భవిష్యత్తులో చేపట్టబోయే పనులు, సత్వరమే పూర్తి చేయాల్సిన పలు పనులపైనా మంత్రి వివరంగా అధికారులతో చర్చించారు. కాగా జనవరి 4వ తేదీన మంత్రి కెటిఆర్ రాక సందర్భంగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలని మంత్రి ఎర్రబెల్లి జిల్లా కలెక్టర్, వరంగల్ నరక కార్పొరేషన్ కమిషనర్ పమేలా సత్పతిలను ఆదేశించారు.

## భక్తి శ్రద్ధలతో సాయి మండల పూజ



మార్మోగిన సాయి నామం

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్27(ప్రజాపాలన): జిల్లా కేంద్రంలోని జన్నాక పూర్ లోని కోదండ రామాలయం లో సాయి బాబా దీక్షాపరులు అత్యంత భక్తి శ్రద్ధలతో మండల పూజ నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ప్రశాంత్ శర్మ వినాయక్ శర్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినాథుడిని పంచామృత స్నానం, అభిషేకం, గణపతి పూజ, లక్ష్మీ పూజ, అష్టోత్తర శతనామావళి, హెూమ కార్యక్రమం, పూర్ణాహుతి, బాబా కు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు వీధుల గుండా సాయి పల్లకితో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. దీనితో పట్టణములో సాయి కీర్తనలు మారుమ్రోగాయి. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తిరుపతి,సురేష్, సునీల్ వెంకన్న తిరుపతి, గంగాధర్ శేఖర్, భక్తులు సిరిపురం భద్రయ్య, శశిధర్ వేణుగోపాల్, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

## అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్న నితీశ్..

(మొదటి పేజీ తరువాయి)

ఆర్సీపీ సింగ్ ఇప్పటివరకు జేడీయూ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. ఇదిలా ఉంటే ఇటీవల జేడీయూకు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీలోకి చేరడంతో జేడీయూ అత్యవసరంగా ఈ సమావేశం నిర్వహించింది. పార్టీ భవిష్యత్తు గురించి, దేశంలో సంభవిస్తున్న రాజకీయ మార్పులను గురించి ఈ సమావేశంలో చర్చించారు.

## ఇండియాలో తొలి వ్యాక్సిన్ ఆక్స్‌ఫర్డ్‌దే!

(మొదటి పేజీ తరువాయి)




అందులో కొవిషీల్డ్ భద్రత, ఇమ్యునోజెనిసిటీ డేటాను పరిశీలించి అత్యవసర వినియోగానికి అనుమతి ఇవ్వడంపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

కొవాగ్జిన్ పరిస్థితి ఏంటి?

ఇండియాలో రాబోతున్న తొలి కరోనా వైరస్ వ్యాక్సిన్ కొవిషీల్డే అని ఓ సీనియర్ అధికారి తెలిపారు. అయితే వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి ఆక్స్‌ఫర్డ్‌తోపాటు భారత్ బయోటెక్, ఫైజర్ కూడా దరఖాస్తు చేసుకున్నాయి. ఇందులో భారత్ బయోటెక్‌కు చెందిన కొవాగ్జిన్ ఇంకా మూడో దశ ప్రయోగాల్లోనే ఉండటంతో ఈ వ్యాక్సిన్ రావడానికి ఇంకా సమయం పట్టవచ్చు. ఇక ఫైజర్ విషయానికి వస్తే.. ఆ సంస్థ నిపుణుల కమిటీ ముందు ఇంకా ప్రజెంటేషన్ ఇవ్వలేదు. ఫైజర్ వ్యాక్సిన్‌కు ఇప్పటికే యూఎస్, యూకే, బ్రహెయిన్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. సీరమ్ వ్యాక్సిన్‌కు సంబంధించి మరింత డేటా కావాలని గత వారమే డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీజీసీఐ) కోరింది. ఫేజ్ 2, 3 ట్రయల్స్‌కు సంబంధించి అప్‌డేట్ చేసిన భద్రత డేటాను ఇవ్వాలని స్పష్టం చేసింది. ప్రపంచంలోనే అత్యధికంగా వ్యాక్సిన్ తయారు చేసే పుణెలోని సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా.. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, వ్యాక్సిన్ తయారీదారు ఆస్ట్రాజెనెకాలతో చేతులు కలిపింది. ఇప్పటికే ఇండియాలో 4 కోట్ల డోసులు కొవిషీల్డ్ తయారు చేసింది.

## వీర జవాన్ రామయ్య విగ్రహ ఆవిష్కరణ



పాలేరు తిరుమ లాయపాలెం డిసెంబర్ 27 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో ఇండియన్ ఆర్మీ వీరా జవాన్ రామయ్య గారి ప్రథమ వర్ధ%శీ%తి సందర్భంగా రామయ్య గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన గౌరవ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాన్నికి అండగా ఉంటానన్నారు.

## మాజి మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి శైలజ హఠాన్మరణం

**నివాళులు అర్పించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( ప్రజాపాలన ) : మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి శైలజ మరణం పట్ల విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సంతాపం వ్యక్తం చేసారు. శైలజ హఠాన్మరణంతో వారి నివాసానికి వెళ్లి మంత్రి, ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తో కలిసి నగరంలోని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసానికి వెళ్లి శైలజ పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. ప్రసాద్ కుమార్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శైలజ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## బంజారా కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



మధిర, డిసెంబర్ 27, ప్రజాపాలన : బంజారా కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ అధ్యక్షులుగా గుండెల ముత్తయ్య ఉపాధ్యక్షులుగా చీదిరాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా చల్లా శ్రీనివాసరెడ్డి.కోశాధికారిగా కోనేరు లీలా శంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆలయ నిర్వహణ కమిటీ మల్లాది వాసు, రంగా హనుమంతరావు, పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్, కళ్యాణపు పుల్లారావు, కటికల సీతారామిరెడ్డి, కర్నాటి శ్రీధర్, ఆళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## పట్టణ బిజెపి మహిళా అధ్యక్షురాలిగా యాస్కి శిరీష

**పట్టణ బిజెపి అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( ప్రజాపాలన ) : పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలిగా యాస్కి శిరీషను నియమించామని పట్టణ బిజెపి అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ కోకట్ మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుచరితారెడ్డి ఆధ్వర్యంలో మహిళా మోర్చా కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ని గడపగడపకు చేర్చాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. మహిళలు ప్రతి ఇంటి పరిస్థితులను పూర్తి అవగాహన కలిగి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా మోర్చా కమిటీకి ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా యాస్కి శిరీష,ఉపాధ్యక్షులుగా పి గిరిజ, ఆర్ గిరిజ ,మ్యాడం జ్యోష్న, ప్రధాన కార్యదర్శులుగా టీ లావణ్య, సిహెచ్ రాధిక ,ఏ రాధిక, కార్యదర్శులుగా పి మంజుల, బి మంజుల, కోశాధికారిగా జి సరిత, కార్యవర్గ సభ్యులుగా పోకల శ్రీలత, పీ శ్రీలత, ఎస్ హేమ ,ఎస్ శైలజ , కుంచెం దీప, యువ మోర్చా అధ్యక్షుడిగా సాయి కృష్ణ ముదిరాజ్ లను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ బిజెవైఎం అధ్యక్షుడు వివేకానంద రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ పర్సన్ శ్రీకాంత్, రాచ శ్రీనివాస్ రెడ్డి, పోకల సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.



## అప్పలరాజు మాటలను వెనక్కి తీసుకోవాలి



**చేబ్రోలు, ప్రజా పాలన :** స్వతంత్ర సమరయోధుడు గౌతు లచ్చన్న విగ్రహాల ను తొలగించాలని రాష్ట్ర మంత్రి సిదిరి అప్పలరాజు అన్న మాటలను వెనక్కి తీసుకోవాలని మండల పరిధిలోని వడ్లమూడి అడ్డరోడ్డు వద్ద గల గౌతు లచ్చన్న విగ్రహం వద్ద బీసీ సంఘం నాయకులు శనివారం ఉదయం ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశనశంకర్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతు లచ్చన్న విగ్రహాన్ని తొలగించాలని తొలిసారి ఎమ్మెల్యే అయి అదృష్టం బాగుండి మత్స్యశాఖ మంత్రి అయినా అప్పలరాజు అనటం చాలా దుర్మార్గపు చర్య అని, గౌతు లచ్చన్న 5 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా, మంత్రిగా పనిచేశారని అలాంటి వ్యక్తి విగ్రహాలను తొలగించమని చెప్పటం విడ్డూరమని అప్పలరాజు గౌతు లచ్చన్న గారి గురించి చెప్పిన మాటలను వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని లేదంటే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసేవరకూ రాష్ట్రం మొత్తం బీసీ నాయకులు పోరాటం చేస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు వీరంకి రంగారావు, పొన్నూరు గౌడ సంఘం నాయకులు బోరు రామారావు, చేబ్రోలు మండలం బీసీ నాయకులు తాటి శంకర్, బిసి సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**వేటపాలెం (ప్రజాపాలన) :** వేటపాలెం స్పందన కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని వేటపాలెం మండల ఎస్సై కె కమలాకర్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ స్పందన కార్యక్ర మాన్ని సోమవారం మధ్యాహ్నం 2:30 నిమిషాలకు నుండి 4:30 నిమిషాల వరకు వేటపాలెం పోలీస్ స్టేషన్లో జరుగుతుందని ఆయన అన్నారు న్యాయ పరమైన మీ సమస్యలకు ఒంగోలు వెళ్లే అవకాశం వీలు లేని వారికి మీ స్థానిక పోలీస్స్టేషన్లలో ఆన్లైన్ స్పందన ద్వారా జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తో ముఖాముఖిగా మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని అంతేకాకుండా మీ న్యాయపరమైన సమస్యలను అతి త్వరగా కొద్దిరోజుల్లోనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు స్పందన కార్యక్రమం లో ఎస్ పి సిద్ధార్థ్ కౌశల్ కి ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన అనంతరం మీరు ఒంగోలులో ఫిర్యాదు చేస్తే ఏ విధంగా రసీదు ఇవ్వబడుతుంది అలానే పోలీస్ స్టేషన్లో రసీదు కూడా ఇవ్వబడుతుందని అన్నారు ఈ అవకాశాన్ని వేటపాలెం మండలం లోని ప్రజలు పోలీస్ స్టేషన్లో సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కమలాకర్ కోరారు.

# కోవిడ్ వ్యాక్సిన్ డ్రై రన్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**విజయవాడ, ప్రజాపాలన :** కృష్ణా జిల్లాలో సోమవారం అయిదు కేంద్రాల్లో డ్రై రన్(వాక్సిన్ మాక్ డ్రిల్) నిర్వహిస్తున్నాం.విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ,కంకిపాడు మండలం ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సూర్యారావు పేటలోని పూర్ణ హార్ట్ ఇన్స్టిట్యూట్(ప్రైవేట్ హాస్పిటల్),కృష్ణవేణి డిగ్రీ కళాశాల, తాడిగడప సచివాలయంలో–4 పెనములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి,ప్రకాశ్ నగర్ యు. పి.హెచ్. సి.విజయవాడ ఎంపిక చేశారు . జిల్లా యంత్రాంగంపై విశ్వాసంతో పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశారు.కలెక్టరు ఏ.యండి. ఇంతియాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 28,29 తేదీల్లో నిర్వహించే టీకా డ్రై రన్ లో కొవిన్ యాప్ పనితీరును ఆరోగ్య కార్యకర్తలు తెలుసుకుంటారు, ప్రజల్లో అవగాహన వస్తుంది.డ్రై రన్ కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.ప్రతీ కేంద్రంలో డ్రై రన్ కోసం మూడు గదులు ఏర్పాటు చేశాం మొదటి గదిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. రెండవ గదిలో వ్యాక్సినేషన్.మూడవ గదిలో అబ్జర్వేషన్ ఉంటుంది.మూడు గదులు కాకుండా అత్యవసర పరిస్థితుల కోసం పది పడకలతో మరో ప్రత్యేక గది సిద్ధం చేశాం.ఈ గదిలో ఎమర్జన్సీ పేషెంట్లకి ట్రీట్ మెంట్ కోసం వివిధ రకాల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారు.ప్రతీ సెంటర్ కి అయిదుగురు వ్యాక్సినేషన్ ఆఫీసర్లు ఉంటారు .ప్రతీ సెంటర్ కి 25 మంది చొప్పున వైద్య సిబ్బందిని ఈ డ్రై రన్ కోసం ఎంపిక చేశాం.డ్రై రన్ నిర్వహణపై వైద్య ఆరోగ్య సిబ్బందికి శిక్షణ పూర్తి చేశాం.డ్రై రన్ లో వ్యాక్సిన్ వేయటం ఉండదు.ఇది కేవలం ట్రయిల్ రన్ మాత్రమే. కోవిన్ యాప్ పరిశీలనతో పాటు ఇతర సమస్యలు తెలుసుకోవడానికే ఈ డ్రై రన్ నిర్వహిస్తున్నాం.ఈ రోజు వైద్య సిబ్బంధి వివరాలు కోవిన్ యాప్ లో అప్ లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేశాం. మచిలీపట్నం సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి డమ్మీ వ్యాక్సిన్ బాక్సులు విజయవాడకి తరలించాం. ఈ రోజు లాజిస్టిక్ ఏర్పాట్లన్నీ పూర్తి చేసి డ్రై రన్ కి సన్నద్దంగా ఉన్నాం. రేపు ఉదయం 9 గంటల నుంచి డ్రై రన్ ప్రారంభవుతుంది అని అన్నారు

## అదే బాటలో హామీలు.. 16 నెలల్లోనే అమలు

### దాచేపల్లి మాజీ జెడ్పిటిసి మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి



**దాచేపల్లి, ప్రజాపాలన :** ప్రజల సమస్యల అవగాహన కు అదేబాట పేరుతో పాదయాత్ర నిర్వహించి సంచలనం సృష్ఠించిన ఎమ్మెల్యే కాసు అదేబాట లో ఇచ్చిన హామీలను 16 నెలల లొనే అమలు చేసి చరిత్ర సృష్ఠించారని వైస్సార్సీపీ మాజీ జెడ్పిటిసి మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి అన్నారు.ప్రకాష్ రెడ్డి మీడియా తో మాట్లాడు తూ గత పాలకుల నిర్లక్ష్యం వలన వైద్య రంగం లో పల్నాడు పూర్తి గా వెనుకబడి పోయిందన్నారు. ప్రమాదాలు జరిగినపుడు గుంటూరు కు తరలించే లోపే ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవార న్నారు. ఈ నేపథ్యంలో పల్నాడు వెనక బాటు తనాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి పల్నాడు కు మణిహారం లాంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీని అనతి కాలం లోనే సాధించి ఎమ్మెల్యే కాసు తన సత్తా చాటుకున్నారని ప్రకాష్ రెడ్డి కొనియాడారు. పల్నాడు మెడికల్ కాలేజీకి స్థల సేకరణ పూర్తియిందని, అంతే గాక కాలేజి నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు సైతం ఆహ్వానించిదని తెలిపారు.సియం జగన్మోహన రెడ్డి సొంత నియోజక వర్గమైన కడప మెడికల్ కాలేజి తో పాటు, పాడేరు, పల్నాడు మెడికల్ కాలేజీలు ముందంజ లో ఉండటం మహేష్ రెడ్డి కృషికి అద్దం పడుతుందన్నారు. త్వరలో పల్నాడులో నర్సింగ్ కాలేజీకి సైతం అనుమతులు తెచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చెప్పారు.అదేబాట లో సాగునీటి కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను స్వయం గా చుసిన కాసు మహేష్ రెడ్డి నియోజక వర్గంలో ఎత్తిపోతల పథకాలకు 180 కోట్లు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.గురజాల నియోజక వర్గంలో కృష్ణా జలాల ద్వారా ఇంటిటికి తాగునీరు అందించేందకు 2,650 కోట్లు కేటాయించారని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు గురజాల, దాచేపల్లి ల ను మున్సిపాలిటీ గా మార్చారని చెప్పారు. ఎమ్మెల్యే కాసు కృషితో రాష్ట్రంలో మూడు మున్సిపాలిటీలు పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల ఉన్న నియోజక వర్గంగా గురజాల సంచలనం సృష్టించినదని ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా గురజాల నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఆమలు చేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి ప్రకాష్ రెడ్డి తన కృత్ఞతలు తెలియజేశారు.

### ఎంపీ రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యలను

## క్రైస్తవులంతా ముక్తకంఠంతో ఖండించాలి

### డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్



**రొంపిచర్ల, ప్రజాపాలన :** స్థానిక రొంపిచర్ల లోని బిసి కాలనీలో నిర్మితమయ్యే బ్రదరన్ క్రిస్టియన్ చర్చి నిర్మాణ విషయంపై ఎంపీ రఘురామకృష్ణంరాజు చేస్తున్న వివాదస్పద వ్యాఖ్యలను క్రైస్తవులంతా ముక్తఖంఠంతో ఖండించాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. రొంపిచర్లలోని బిసీ కాలనీలో నిర్మితమవుతున్న చర్చి నిర్మాణపనులను రమేష్ కుమార్ పర్యవేక్షించారు. నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజుకు రొంపిచర్లలో నిర్మితమవుతున్న చర్చితో ఏం సంబంధమని రఘురామకృష్ణంరాజుకు దమ్ము,ధైర్యం ఉంటే క్రైస్తవుల ఓట్లు లేకుండా తమ పార్లమెంట్ పరిధిలో గెలవాలని వైస్సార్ పార్టీలో గెలిచి బిజెపికి కోవర్టుగా వ్యవహరిస్తున్నారని రొంపిచర్లలో నిర్మితమవుతున్న చర్చికి విడుదలవుతున్న ప్రభుత్వని ధులపై వివాదాన్ని సృష్ఠించాలని చూస్తే సహించబోమని ఇటువంటి ఘటనలపై క్రైస్తవులంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరముందని భారతదేశం లౌకిక దేశమని ఇందులో అన్ని కులాల వారు,అన్ని మతాలవారు, అన్ని జాతులవారు ఐకమత్యంగా జీవిస్తున్నారని ఒకరి మతాన్ని మరొకరు గౌరవించుకునే సాంప్రదాయముందని ఇటువంటి సాంప్రదాయాలను మరచి ఎంపీ రఘురామకృష్ణంరాజు లాంటి వ్యక్తులు క్రైస్తవులపై విషంకక్కుతున్నారని నరసాపురం పార్లమెంట్ పరిధిలోని క్రైస్తవులంతా రాబోయే ఎన్నికలలో రఘురామకృష్ణంరాజుకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధిచెప్పాలని కోరారు.

ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సరి కొండ తిమ్మరాజు, గుంజి కృపా రావు, ఒంటి పులి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# రావిపాడులో వైభవంగా ఇళ్ల పట్టాల పంపిణీ







**నరసరావుపేట. ప్రజాపాలన :** 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇటువంటి మహత్తర కార్యక్రమం చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి . రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం ఏర్పడిందని ,70 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని కార్యక్రమాన్ని చేసి చూపి దమ్మున్న నాయకుడని నిరూపించుకున్న నేత మన నవ యువ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టి ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని "మాట తప్పని- మడమ తిప్పని" నేతగా కొనియాడబడుతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ఇళ్ళులేని పేదలందరికి రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల 75 వేలమందికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ఆదివారం నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నరసరావుపేట జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అజయ్ నుపూర్ ఎమ్మార్వో రమణ నాయక్ వైఎస్సార్సీపీ నరసరావుపేట మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మురబోయిన శ్రీనివాసరావు చల్ల నారపరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పిల్లి ఓబుల్ రెడ్డి వైస్సార్సీపీ యసి నాయకులు వంపుగుడి జాన్ రావిపాడు వైఎస్ఆర్సిపి నాయకులు మదినేని వాసు జోజిబాబు కొనతం రామకోటేశ్వరవు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.






అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం
అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.
జై భీం, జై ఫూలే, జై బహుజన
సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 28, డిసెంబరు 2020

జాతీయస్థాయిలో పి.వి.కి ఎంత ఘనత ఉన్నా, దాన్ని తెలంగాణ రాష్ట్రానికి అన్వయించడమెలాగో మనకు అర్థం కాకపోయినా, కెసిఆర్‌కు ఏదో ఆలోచన ఉండే ఉంటుంది. బహుశా, ఈ విషయంలో కెసిఆర్ గురిపెట్టింది కాంగ్రెస్‌కు కాక, భారతీయ జనతా పార్టీకి ఏమో? పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి తరువాత నరసింహారావు జ్ఞావకాన్ని తమ వరంవరలో కలుపుకుందామని చూస్తున్న భారతీయ జనతా పార్టీ పైచేయి అయ్యేందుకేనేమో ఈ అంగరంగ వైభవ స్మృతి ఉత్సవాలు? మౌనముని అని పేరు తెచ్చుకున్న పి.వి. కాలాన్ని, వ్యవస్థను మలుపుతిప్పే సాహసాలను స్వభావరీత్యా ఇష్టపడేవారు కాదు. చరిత్రగమనాన్ని, దానిలోని వైచిత్రులను ఆసక్తితో గమనించే తాత్వికుడు కావచ్చునేమో కానీ, చరిత్రను మార్చే కర్తవ్యాలను ఆయన పెట్టుకోలేదు. ప్రజలకు ఎంత మతిమరుపు ఉంటే నాయకులకు అంత మంచిది అని అంటుంటారు, కానీ అది కేవలం చమత్కారం మాత్రవే. ఏలికలు కోరుకున్న విషయం మరచిపోవాలి, వారు చెప్పిన అంశం గుర్తుపెట్టుకోవాలి. గడ్డకట్టిన నిశ్శబ్దం, అంతరించిన ఆనవాళ్లు, పాతిపెట్టిన సత్యం%--% మరుపును విధిస్తాయి. హోరెత్తించే భజనలు, అడుగడుగునా సంకేతాలు, క్షణం కూడా ఆదమరచలేనంత ప్రచారం జ్ఞాపకాన్ని ఉద్దీపింపజేస్తాయి. స్మృతి, విస్మృతి కీలకమైన రాజకీయ దినుసులు. అన్యాయమో, అఘాయిత్యమో జ్ఞాపకం అయినప్పుడు, అది వర్తమానంలో ప్రతీకారానికి ప్రేరణ ఇస్తుంది. ఒక జ్ఞాపకం అధికారపు భద్రతకు హానికరం అయినప్పుడు, విస్మృతి యథాతథస్థితికి పూచీపడుతుంది. ఈ మధ్య రెండు అంశాలు మన జ్ఞాపకాలను స్పృశించాయి. ఒకటి%--% నలభై ఐదేళ్ల నాటి అత్యవసర పరిస్థితి. చీకటి రోజులు, ప్రజాస్వామ్యం రద్దు, భావాలకు సంకెళ్లు, వార్తలకు సెన్సార్, కార్యకర్తలందరికీ కటకటాలు. మూడు దశాబ్దాలు కాకుండానే స్వతంత్ర భారతదేశం అంతటి నియంతృత్వంలోకి వెళ్లడం విషాదమే. ఆ నాటి ఆ దుర్మార్గంలో ఏడాదిన్నరకు పైగా నిర్బంధంలో గడిపినవారిలో కొందరు ఇప్పుడు ఉన్నతస్థానాలలో ఉన్నారు. కొందరు ఇప్పుడు కూడా నిర్బంధాలను ఎదుర్కొంటున్నారు. ఇందిరాగాంధీ తన అధికారానికి తిరుగులేకుండా చేసుకోవడానికి, న్యాయవ్యవస్థను ధిక్కరించి, ప్రజాస్వామ్యాన్ని అపహసించి ఎమర్జెన్సీని విధించారు. పైగా, ఆ నిర్బంధ కాలాన్ని అనుశాసన పర్వమని, ప్రగతిశీల ఘట్టమని చాటింపు వేశారు. కానీ, అప్పటికీ ఇప్పటికీ తేడా ఎంత? ఆనాడు మూకుమ్మడి నిర్బంధం, ఇప్పుడు గురిపెట్టిన నిర్బంధం. అప్పుడు పత్రికలకు సెన్సార్, ఇప్పుడు సెన్సారే అవసరంలేని మంత్రాంగం. అప్పటికింకా టాడా లేదు, పోటా లేదు. ఇప్పుడు, రౌలట్ చట్టాన్నే తలదన్నిన ఊపా ప్రజాస్వామ్య శిరస్సు మీద మహాఖడ్గమై ఊగుతున్నది. ఏ మాటకు ఆ మాటే చెప్పుకోవాలి, ఇందిర ఎమర్జెన్సీ కేవలం అధికార లాలసతో చేసిందే, తప్ప, దేశప్రజల బౌద్ధిక, మానసిక చట్రాలను మార్చివేసి, మరబొమ్మలుగా మార్చాలన్న పెద్ద ప్రాజెక్టు ఏదీ ఆమెకు లేదు. ప్రజల ఆలోచనలను కట్టడి చేసి, మరమ్మత్తు చేసి, వశీకరణం చేసుకోవాలన్న వ్యూహం ఆమెకు ఉందని చెప్పలేము. కానీ, ప్రస్తుత పరిస్థితి అట్లా లేదే? సమస్త వ్యవస్థలను దారికి తెచ్చుకుని, అభిప్రాయ, భావ కల్పనా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని, ప్రత్యర్థులపై సడలింపు లేని కాఠిన్యం చూపుతున్న పాలనలను చూస్తున్నాము. ఎవరో వ్యాఖ్యానించినట్టు, ఇప్పటి చిమ్మ చీకటిలో ఆ నాటి జ్ఞాపకం మసకచీకటిగా మాత్రమే అనిపిస్తున్నది తప్ప మరింత అంధకారంగా కాదు. వర్తమాన పరిస్థితులలోని ఆత్యయిక స్థితిని కొందరు ప్రకటించదలచుకున్నారు. అదే సమయంలో, అత్యవసర పరిస్థితికీ, ఇప్పటికీ ప్రజాస్వామ్యం స్థితిగతుల గురించీ తారతమ్య చర్చ వస్తుందని వారు మరచిపోయారు. జ్ఞావకరంగంలో క్రీడలాడిన మరొక అంశం%--% పి.వి. నరసింహారావు శతజయంతి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారతదేశ హోంమంత్రిగా, విద్యామంత్రిగా, విదేశాంగమంత్రిగా, ప్రధానమంత్రిగా, తరువాత బిజెపిలో కలుపుకున్నట్టు, నరసింహారావును మరణానంతరం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రసమితిలో చేర్చుకున్నారా%--% అన్న కొంటె సందేహం కూడా మనకు కలగవచ్చు. సుదీర్ఘమైన, బహుముఖమైన వ్యక్తిత్వం నరసింహారావుది. ఆయన రచయిత, అనువాదకుడు, పండితుడు. అదే సమయంలో ఆయన జనరంజక నాయకుడు కాదు. మొదటి తెలంగాణ ఉ

## రాజకీయ జ్ఞాపకాలు, జ్ఞాపక రాజకీయాలు

చూడకుండా, తీవ్రజాతీయత, ఆత్మనిర్భరతల మేలిముసుగు కప్పుకున్నప్పుడు, నలభైఐదేళ్ల నాటి జ్ఞాపకమే భయానకంగా కనిపిస్తుంది. అత్యవసర పరిస్థితిని, దాని బాధలను అనుభవించిన వారి ప్రతినిధిగా ఇప్పుడు అధికారంలో ఉన్న జాతీయపార్టీ నాటి జ్ఞావకాన్ని ఒక నైతిక ట్రోఫీగా ప్రదర్శించాలని ప్రయత్నించింది. చేవచచ్చి ఉన్న కాంగ్రెస్‌ను మరో దెబ్బ వేయడానికి పనికివచ్చింది కూడా. ఎమర్జెన్సీని ఎందరో ఎదిరించారు, ఎందరో లొంగిపోయారు. ఇందిరకు తోకగా మారిన వారి సంగతి వదిలిపెడితే, తక్కిన ఏ రాజకీయపక్షం లోనూ పూర్తిగా వీరత్వాన్నే చూపినవారు లేరు, అందరూ లొంగిపోయినవారే లేరు. అనేక పార్టీలలో ఎమర్జెన్సీ గురించిన భేదాభిప్రాయాలు అంతర్గతంగా రాజుకున్నాయి కూడా. సంఘ్‌పరివార్, దాని రాజకీయ ప్రతినిధులు కూడా పూర్తిగా ఎమర్జెన్సీని వ్యతిరేకించిన వారు కాదు. నానాజీ దేశ్‌ముఖ్ వంటి వారు గట్టి వైఖరి తీసుకోగా, మరి కొందరు మెతక వైఖరి తీసుకున్నారు. పెద్ద పెద్ద నాయకులే ఇందిరాగాంధీ నుంచి వెసులుబాట్లను పొందారు. పాకిస్థాన్‌ను యుద్ధంలో ఓడించినందుకు, ఆ దేశాన్ని రెండుగా విభజించినందుకు ఇందిర అంటే సానుకూలత ఉన్న వారు సంఘ్‌పరివార్ నాయక శ్రేణులలో కూడా ఉండేవారు. కానీ, ఆ నాటి విశేషాలను మరుగుపరచి, కాంగ్రెస్ చేసిన అఘాయిత్యానికి తాము బాధితులమని, దాన్ని ఎదిరించిన ప్రజాస్వామిక వీరులమని ఇప్పుడు భారతజాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా %--% ఇన్ని కీలకపదవులలో ఉండిన వ్యక్తి శతజయంతి ఉత్సవాలు జరగడంలో, జరవడంలో ఆశ్చర్యమూ లేదు, అసహజత్వమూ లేదు. అంతా బాగుంటే, అంటే ఆయన జీవితాంతం కలసి నడిచిన పార్టీ ఇందులో అగ్రగామిత్వం తీసుకుని ఉంటే, ఇప్పుడు జరుగుతున్న దాని కంటె కూడా అట్టహాసంగా చేయవచ్చును. అలా కాక, చొరవా, ఉత్సాహమూ ఇతర శిబిరాల నుంచి రావడం ప్రత్యేకమైన కుతూహలాన్ని కలిగిస్తున్నది. ఎమర్జెన్సీ జ్ఞాపకం లాగానే, ఈ జ్ఞాపకం కూడా కాంగ్రెస్‌ను బాధించేది. పి.వి. నరసింహారావు అంత్యక్రియలు జరిగిన తీరు, ఢిల్లీలో ఆయన పార్థివదేహాన్ని పార్టీ ఆఫీసులో ప్రదర్శించడానికి నిరాకరించడం ప్రజల నిరసనను పొందిన సంఘటనలు (నిజానికి, ఆ సమయంలో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలలో కెసిఆర్ భాగస్వామిగా ఉన్నారు). కాంగ్రెస్ పార్టీని మరోసారి బోనులో నిలబెట్టడానికి తెలంగాణ ముఖ్యమంత్రికి పి.వి. శతజయంతి సందర్భం ఒక అవకాశం ఇచ్చింది. కానీ, ఇప్పుడు అర్జెంటుగా కాంగ్రెస్‌ను దెబ్బతీయవలసిన అగత్యమేమీ లేదు. వారిప్పట్లో కోలుకునే సూచనలేమీ కనిపించడం లేదు కూడా. తెలంగాణకు చెందిన ఒక ప్రముఖవ్యక్తి, తన పార్టీకి చెందని వ్యక్తికి ఘననివాళి ఇవ్వడం ద్వారా భావోద్వేగాలను అదనంగా సంతృప్తి పరచడం ఆయన లక్ష్యం కావచ్చు. వల్లభ్‌భాయ్ పటేల్‌ను ఇన్ని ఏండ్ల ద్యమం తరువాత ఆయనకు ముఖ్యమంత్రి పదవి వచ్చింది. తెలంగాణ వాడు కావడం వల్లనో, భూసంస్కరణలను ప్రవేశపెట్టినందుకో%--% ఆయన దీర్ఘకాలం ఆ పదవిలో కొనసాగలేదు. కానీ, ఆయన ప్రత్యేక వాది కారు. తెలంగాణ వెనుకబాటుతనం విషయంలో ఆయన ముఖ్యమంత్రిగా కానీ, కేంద్రమంత్రిగా కానీ, ప్రధానిగా కానీ ప్రత్యేక శ్రద్ధ చూపినవారు కాదు. తెలంగాణ ఉద్యమం మలిదశ గురించి ఆయన చివరి రోజులలో ఆసక్తిగా తెలుసుకునేవారని అంటారు, అంతకుమించి తెలంగాణ ఉద్యమానికి ఆయనకు సంబంధం లేదు. ఢిల్లీకి రాజయినా, తల్లికి కొడుకు కాలేకపోయారని ఆరోజుల్లో ఉద్యమకారులు వ్యాఖ్యానించేవారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు అయిన కెసిఆర్, ఏ కోణంలో పి.వి. నరసింహారావును 360 డిగ్రీల వ్యక్తిత్వం అన్నారో తెలియదు. దురదృష్టవశాత్తూ, పి.వి. అనేక కీలకఘట్టాలలో కీలకమయిన బాధ్యతలలో ఉండి, వైఫల్యాలను చవిచూశారు. ఇందిర హత్య, అనంతరం సిక్కుల ఊచకోత సమయాల్లో కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. బాబ్రీమసీదు కూల్చివేత ఆయన ప్రధానిగా ఉన్న కాలంలో జరిగిన అతి పెద్ద ఘటన. దీని విషయమై సొంత పార్టీ వారే ఆయనను తప్పు పట్టారు. ప్రధానిగా ఉన్న కాలంలోనే పంజాబ్‌లో, కశ్మీర్‌లో కఠినమైన చర్యలు%--% ఆయా వర్గాల వారి నుంచి నిరసనలకు కారణమయ్యాయి. ఇక ఆయన కిరీటంలో కలికితురాయిగా అందరూ చెప్పే ఆర్థిక సంస్కరణలు కూడా, వాటిని స్వాగతించేవారు మాత్రమే మెచ్చేవి. ఒక కీలకమయిన దశలో కీలకమయిన నిర్ణయం తీసుకోవడంలో వ్యక్తిగత చొరవ ఉన్నప్పటికీ, ఆ దశకు పూర్వదశ, ఒక అనూచాన క్రమం, గ్లోబల్ పరిణామాల దోహదం కూడా ఉన్నాయి. అసమగ్రమో, అసమర్థమో%--% ఏమయినప్పటికీ 1972లో భూసంస్కరణలకు ఆయన చేసిన ప్రయత్నం మాత్రం ప్రశంసనీయం. అదే సమయంలో ఆ సంవత్సరం ఎన్నికలలో బిసి కులాల వారి అభ్యర్థులను పెద్దసంఖ్యలో ఎంపిక చేసి, సామాజిక సమతుల్యతకు సానుకూల పక్షపాతమే మార్గమని ఆయన సూచించారు. మౌనముని అని పేరు తెచ్చుకున్న పి.వి., కాలాన్ని, వ్యవస్థను మలుపుతిప్పే సాహసాలను స్వభావరీత్యా ఇష్టపడేవారు కాదు. చరిత్రగమనాన్ని, దానిలోని వైచిత్రులను ఆసక్తితో గమనించే తాత్వికుడు కావచ్చునేమో కానీ, చరిత్రను మార్చే కర్తవ్యాలను ఆయన పెట్టుకోలేదు. "ఈ దేశంలో యు%--%టర్నులు సాధ్యం కావు. ఎక్కడ నిలచున్నామో, ఎటు కదులుతున్నామో అవగాహన ఉంటే మాత్రమే మలుపు తిరగడం కుదురుతుంది" %--% అన్నారాయన శేఖరగుప్తాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో. ఆయన రావడం, కాలం కలసి రావడం%--% రెండూ ఒకేసారి జరిగాయని రాజ్‌మోహన్ గాంధీ అంటారు. జాతీయస్థాయిలో పి.వి. కి ఎంత ఘనత ఉన్నా, దాన్ని తెలంగాణ రాష్ట్రానికి అన్వయించడమెలాగో మనకు అర్థం కాకపోయినా, కెసిఆర్‌కు ఏదో ఆలోచన ఉండే ఉంటుంది. బహుశా, ఈ విషయంలో కెసిఆర్ గురిపెట్టింది కాంగ్రెస్‌కు కాక, బిజెపికి ఏమో? పటేల్, లాల్ బహదూర్ శాస్త్రి తరువాత నరసింహారావు జ్ఞావకాన్ని తమ వరంవరలో కలుపుకుందామని చూస్తున్న బిజెపిపై పైచేయి అయ్యేందుకేనేమో ఈ అంగరంగ వైభవ స్మృతి ఉత్సవాలు?

# రైతును ఒంటరి చేసే కుట్రలు చెల్లవు..!

చేసిన తప్పు సరిదిద్దుకోకుండా మోడీ రైతులపై ఎదురు దాడికి దిగారు. రైతుకు మద్దతు ఇచ్చే వారందరినీ ద్రోహులుగా ముద్ర వేస్తున్నారు. 'నన్ను నమ్మండి! రైతును ఉద్ధరించడానికే వ్యవసాయ చట్టాలు చేశాను' అంటున్నారు. మోడీ 2014 ఎన్నికల్లో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తానన్నారు. పంటకు అయ్యే పెట్టుబడులపై 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయం చేయాలనే స్వామినాథన్ సిఫార్సు అమలు చేయలేదు. పైగా స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయలేమని సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన మోడీని ఎలా నమ్మాలో విజ్ఞులైన వారు చెప్పండి.

రైతు కోరుతున్నది ఏమిటి? మోడీ చేసింది ఏమిటి?

కనీస మద్దతు ధర చట్టబద్ధం చేసి, అంతకు తక్కువకు కొన్నవారిని శిక్షించే చట్టం చేయమని రైతులు కోరుతున్నారు. కనీస మద్దతు ధర ఉంటుంది అంటున్న మోడీకి ఆ ముక్క చట్టంలో రాయడానికి అభ్యంతరం ఏమిటి? రైతుకు అన్యాయం చేసే వ్యాపారులను శిక్షించడానికి మోడీకి అభ్యంతరం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, వ్యాపారులు ఎవరి మీదా...రైతుగానీ, అతని తరఫున గాని ఎవరూ కోర్టుకు వెళ్ళడానికి లేదని మోడీ చట్టంలో ఎందుకు పొందుపర్చారు? ఇది కూడా రైతు మేలు కోరి చేశారంటారా? దేశ విదేశీ కంపెనీలు రైతును మోసం చేస్తాయని మోడీకి తెలుసు. అందుకే కోర్టుకు వెళ్లకుండా రైతు కాళ్ళూ చేతులు కట్టేయడానికే చేశారు కదా? రైతు ప్రశ్నకు 'నమ్మండి' అనడం తప్ప మోడీ వద్ద, అతని మద్దతుదారులైన జయప్రకాష్ నారాయణ వంటి వారి వద్ద సమాధానాలు లేవు.

కార్పొరేట్లకు ప్రజలను దోచుకునే స్వేచ్ఛ ఇవ్వలేదా?

ఎంతైనా నిల్వ చేసుకునే స్వేచ్ఛ రైతుకు ఇచ్చానని మోడీ అంటున్నారు. దేశంలో ఈ స్వేచ్ఛ లేక నష్టపోయిన రైతును ఒక్కరినైనా చూపిస్తారా? రైతు నిల్వ చేసుకునేందుకు పండిస్తాడా? లేక అమ్ముకు నేందుకు పండిస్తాడా? వేలు, లక్షల టన్నులు పండించే రైతులు దేశంలో వున్నారా? రైతుకు అక్కరలేని చట్టం ఎందుకు చేశారు? బడా వ్యాపారులకు ఇప్పటి వరకు వేలు, లక్షల టన్నులు నిల్వ చేసుకునే అవకాశం లేదు. మోడీ చట్టంతో వ్యాపారులకు భారీగా నిల్వ చేసి నిత్యావసరాలు బ్లాక్ చేసి ప్రజలను లూటీ చేసే సౌకర్యం కల్పించడం నిజం కాదా?

రైతు ఎక్కడైనా అమ్ముకోవచ్చా? ఎంత మోసం!

ఎక్కడైనా అమ్ముకునే హక్కూ, స్వేచ్ఛ ఈ చట్టంలో రైతుకు ఇచ్చానని మోడీ అంటున్నారు. ఇపుడు దేశంలో ఎక్కడైనా అమ్ముకునేందుకు రైతుకు వున్న ఇబ్బంది ఏమిటి? రైతు దేశమంతా తిరిగి ఎక్కడ ధర ఉంటే అక్కడ అమ్ముకోగలడా? రైతు వ్యాపారస్తుడు కాదని మోడీకి తెలియదా? రైతు ఎక్కడ ధర వుంటే అక్కడకు తీసుకెళ్ళి అమ్ముకోలేడని ప్రధానికి తెలియదా? దేశ విదేశీ కార్పొరేట్ కంపెనీలు దేశమంతటి నుండి పంటను ఎత్తుకు పోయేందుకు లైసెన్సు తప్ప రైతుకు ఏ ఉపయోగం వుండదని బిజెపి కి, దాన్ని బలపర్చిన వారికి తెలియదా? రాష్ట్రాలకు పన్నులు ఎగ్గొట్టి, రాష్ట్రాల అనుమతులు లేకుండా నేరుగా పంటను తీసుకుపోయేందుకు కార్పొరేట్ కంపెనీలకు మోడీ ప్రభుత్వం అనుమతే ఇది. ప్రపంచ బ్యాంకు సిద్ధాంత బద్ధులై, కార్పొరేట్ మిత్రులుగా, ఆపైన మోడీ చేతి లోని సిబిఐ కి భయపడి ప్రాంతీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి తప్ప రాష్ట్రాలకు, రైతులకు, ప్రజలకు నష్టమని తెలియక కాదు.

రైతును కూలీగా మార్చే కాంట్రాక్టు వ్యవసాయం

రైతు మొదట కంపెనీతో ఒప్పందం చేసుకుంటాడు. కంపెనీ చేసుకున్న ఒప్పందం అమలు చేయక, ధర ఇవ్వక మోసం చేసినా రైతు చేసేది ఏమీ లేదు. కాంట్రాక్టు రద్దు చేసుకొని స్వంతంగా వ్యవసాయం చేసినా మరల మార్కెట్లో ఆ కంపెనీల మోసమే ప్రత్యక్షం అవుతుంది. అప్పటికే ప్రభుత్వం మార్కెట్ నుండి తప్పుకొంటుంది. చిన్న వ్యాపారులను తిమింగలాల వంటి బడా వ్యాపార సంస్థలు మింగేస్తాయి. ఎటుచూసినా రైతుకు గోచరించేది విష వలయమే. చేసేదిలేక తన భూమిని కార్పొరేట్ కంపెనీకి లీజుకు ఇచ్చేసి కూలీగా మారిపోవడమే రైతుకు గతి. అందుకు అవసరమైన ఏర్పాట్లు మోడీ చట్టంలో చేసి వున్నారు. రైతు భూమిని స్వాధీనం చేసుకొని కంపెనీయే వ్యవసాయం చేస్తుంది. అదే కార్పొరేట్ వ్యసాయం. మోడీ చేసిన చట్టాల్లో ప్రతి ఒక్కటీ బడా వ్యాపారులకు తప్ప రైతుకు ఏం ప్రయోజనం కలుగుతుందో చెప్పమనండి?

ప్రజలను ఎలా దోచేస్తాయో చూడండి

విజయవాడలోని బిగ్ బజార్‌లో 200 గ్రాముల మిర్చి రూ.80. అంటే కిలో రూ.400. అదే బీసెంట్ రోడ్డులో కిరాణా కొట్టులో కిలో రూ.180. ఎంత తేడా! రేపు మోడీ చేసిన వ్యవసాయ చట్టాలు అమలైతే నిత్యావసర సరుకంతా కార్పొరేటు కంపెనీలకే చేరుతుంది. చిరు వ్యాపారులు అంతం అవుతారు. మిగిలేది బడా వ్యాపారులే. చిరు వ్యాపారుల పోటీ వున్నా ఇంత దారుణంగా దోచేస్తున్న బడా వ్యాపారులు...రేపు చిరు వ్యాపారులు అంతమైన తరువాత ప్రజలను బతకనిస్తారా!

రైతులు మాత్రమే కాదు.. అందరూ నష్టపోతారు

ప్రభుత్వం పంట సేకరించదు. ప్రభుత్వం వద్ద తిండి గింజలు, నిత్యావసరాలు ఉండవు. కనుక ప్రభుత్వ రేషన్ ఉండదు. రేషన్‌కు బదులు నగదు బదిలీ చేస్తామని మన రాష్ట్ర మంత్రులు ప్రచారం మొదలు పెట్టారు. అదే జరిగితే ప్రజలందరూ ప్రతి గింజ కోసం మార్కెట్ మీదే ఆధారపడాలి. అపుడు కార్పొరేట్ల దోపిడీకి అవధులు ఉండవు. మోడీ వ్యవసాయ చట్టాల వలన రైతులే కాదు. తిండి తినే ప్రతి ఒక్కరూ నష్టపోతారు. ప్రజలందరి నష్టమే దేశ విదేశీ కార్పొరేట్లకు లాభం. అదే మోడీ లక్ష్యం.




విద్యుత్ బిల్లు మహా ప్రమాదం

మోడీ చేసిన విద్యుత్ బిల్లులో పంపిణీ ప్రైవేటీకరణ చేయాలి. ఉచిత విద్యుత్ వుండదు. సబ్సిడీ 20 శాతం కంటే ఇవ్వకూడదు. స్మార్ట్ మీటర్లు పెట్టాలన్నవి ప్రధానమైన అంశాలు. ప్రైవేట్‌వారి నిర్వాకం ఎంత అద్వాన్నంగా వుంటుందో ఢిల్లీ, ఒడిషా అనుభవాలు చెబుతున్నాయి. ఉచిత విద్యుత్ ఇవ్వకుంటే రైతుపై పెనుభారం పడుతుంది. పంట ఉత్పత్తి ఖర్చు పెరుగుతుంది. ఆ భారమంతా ఆహార పదార్థాల ధరల పెరుగుదలకు దారి తీస్తుంది. ఎస్‌సి, ఎస్‌టి లకు ఉచిత విద్యుత్ వుండదు. సబ్సిడీ కుదించడం వలన అందరిపై విద్యుత్ చార్జీల మోత తప్పదు. ప్రైవేట్ కంపెనీలకు లాభం చేకూర్చడమే మోడీ విద్యుత్ చట్టం ఉద్దేశం. ఇందులోనూ రైతు ఒక్కడే నష్టపోడు. ప్రజలంతా నష్టపోతారు.

రైతు సంఘాలు, రాష్ట్రాలు, పార్లమెంటులో చర్చించలా

అరవై శాతం ప్రజలు జీవిస్తున్న వ్యవసాయ రంగంలో చట్టాలు ఎలా వుండాలో, వాటిలో ఏం వుండాలో రైతు సంఘాలతో గాక అంబానీ, అదానీ తదితర బడా వ్యాపార సంస్థలతో మోడీ చర్చిస్తున్నారు. ప్రధాని ఇంత వరకు ఏ ఒక్క కార్మిక, ఉద్యోగ, రైతు సంఘంతో ఒక్క నిముషం కూడా మాట్లాడి ఎరగడు. వ్యవసాయ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సెలెక్టు కమిటీకి పంపమని మెజారిటీ పార్లమెంటు సభ్యులు డిమాండ్ చేసినా సెలెక్ట్ కమిటీకి పంపలేదు. బిల్లులను ఓటింగుకు పెట్టమని మెజారిటీ సభ్యులు పట్టుపట్టినా ఓటింగుకు పెట్టలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి బిల్లులు పాస్ అయినట్లు సభాపతి ప్రకటించేశారు.

రైతులను ఒంటరి చేసే కుట్ర

రైతు తిరుగుబాటుతో మోడీ ప్రభుత్వం కంగుతిన్నది. అవినీతిపరులైన రాజకీయ నాయకులను, పార్టీలను లొంగదీసుకుని ఇష్టానుసారం చెలాయిస్తున్న బిజెపి, దాని కార్పొరేట్ మిత్రులు రైతుల నుండి ఇంత తీవ్రమైన ప్రతిఘటన ఎదురౌతుందని కలలో కూడా ఊహించలేదు. రైతులను ఒంటరి చేసి దెబ్బ తీసే కుట్రలు చేస్తున్నారు. రైతులను ఖలిస్తాన్ ఉగ్రవాదులనీ, పాకిస్తాన్, చైనా ఏజెంట్లనీ ముద్ర వేసి దేశ ప్రజల నుండి వేరు చేసే నీచాతినీచమైన ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ఉద్యమాన్ని పంజాబుకే పరిమితం చేసి దేశ ప్రజల నుండి వేరు చేసే కుట్ర చేస్తున్నారు. ఇంకోవైపు అది కేవలం రైతు సమస్యేనన్న ప్రచారంతో మిగతా ప్రజలు భాగస్వాములు కాకుండా కుతంత్రాలు చేస్తున్నారు.

రైతుకు అన్ని వైపులా మద్దతు – విజయం రైతుదే

బిజెపి అబద్ధాలు, కుట్రలు, కుతంత్రాలు ఎల్లకాలం చెల్లవు. ఢిల్లీకి దగ్గరలో ఉన్న ఉత్తరాది రాష్ట్రాల రైతులు ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొంటున్నారు. దక్షిణాది రైతులు ఎక్కడికక్కడ ఉద్యమిస్తున్నారు. కార్మిక వర్గం సంపూర్ణ మద్దతునిస్తున్నది. కళాకారులు, కవులు, మేధావుల మద్దతు రైతుకు వున్నది. విద్యార్థి, యువత, మహిళల దన్ను వున్నది. మాజీ సైనికులు, సినీ ప్రముఖుల నుండి రైతుకు సహకారం వుంది. అంతర్జాతీయ సమాజం రైతు ఉద్యమాన్ని బలపరుస్తున్నది. రైతులు, కార్మికులు కలిస్తే ఎవరినైనా ఓడించి తీరుతారు. బిజెపి, కార్పొరేట్లను ఓడించేందుకు యావత్ ప్రజలు ఒక్కటై రైతుకు మద్దతు ఇవ్వాలి.

## ఇళ్ల పట్టాలు పంపిణీ







**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 27 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినటు వంటి నవరత్నాలలో భాగంగా పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేరబోతున్నతరుణంలో సోమవారం పె నుగంచిప్రోలు మండలంలోని గ్రామాలలో పేదలంద రికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయటానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ సామినేని ఉదయభాను విచ్చేయుచున్న సందర్భంగా,సర్వం సి ద్ధం చేస్తున్న మండల స్థాయి గ్రామ స్థాయి నాయకులు,అధికారులు, ముఖ్యమంత్రి జగన్ మోహ న్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి నవరత్నాలుప్రతి పేదవా రికి ఇంటికి చేరవేయటానికి వాలంటీర్ మరియు సచి వాలయ వ్యవస్థ ను రూపొందించారు,గ్రామంలోని స చివాలయాలలో నవరత్నాలలో అర్హులైన వారందరి లిస్టు బహిర్గతం చేయమని అధికారుల ఆదేశం,నవర త్నాలలో అన్నింటి లిస్టులు బహిర్గతం చేసి, పేదవారి ఇళ్ల స్థలాలు లిస్టు బహిర్గతం చేయకపోవడంపై పలు అనుమానాలు లేవనెత్తుతున్నాయి, అదేమిటి అని ప్రజల సచివాలయ సిబ్బందిని ప్రశ్నించగా, రెవె న్యూ డిపార్ట్మెంట్ వారి దగ్గర ఉందని,రెవిన్యూ డిపా ర్ట్మెంట్ వారిని అడగగా నాయకుల దగ్గరే ఉన్నది అని అంటున్న వైనం,అదేవిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు అందుతా యా లేదా అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్న మండ లంలోని ప్రజలు, గతంలో కాలనీ ఇల్లు, అదేవిధంగా ఇంటి పన్ను ఉన్న వారికి కూడా ఇళ్ల పట్టాల లిస్టులో పేర్లు ఉన్నట్టు ప్రజల గుసగుసలాడుతున్నారు,ఇంక ముందు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల పైన కూడా ఈ ఇళ్ల స్థలాల పంపిణీ ప్రభావం ఉంటుందని మండలంలోని ప్రజలు వాపోతున్నారు.

### మహిళల పేరుతో 31 లక్షల నివాస స్థల పట్టాలివ్వడం దేశ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



**పామర్రు, ప్రజాపాలన :** మహిళల పేరుతో 31 లక్షల నివాస స్థల పట్టా లిచ్చి ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపట్టడం దేశ చరిత్రలో ఒక సువర్ణాధ్యా యం పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం పామర్రు మండలం పెదమద్దాలి గ్రామంలో శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికాలుతో కలసి లబ్దిదారులకు ఇం టిస్థల పట్టాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా ఒకేసారి 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమయ్యిందన్నారు. నేడు వైయస్సార్ జగనన్న ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమాలు పెద్ద ఎత్తున లబ్దిదారులు ఆధ్వర్యంలో ఊరూరా పండుగ వాతావరణంలో నిర్వ హించుకుంటున్నారు. మహిళల పేరుతో ఇన్ని లక్షల నివాస స్థల పట్టాలిచ్చి ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపట్టడం దేశ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమన్నారు.

## రైతులకు అండగా ఉంటాం

### కారంపూడి మండల కాంగ్రెస్ పార్టీ



**కారంపూడి, ప్రజాపాలన :** స్థానిక కాంగ్రెస్ పార్టీ కర్యాలయంలో పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు కారంపూడి మండల అధ్యక్షుడు గమిడి నాగరాజు ఆధ్వర్యంలో ఈ సమస్య ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథులుగా దుర్గి మండలాధ్యక్షుడు చీమట వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షుడు తూము శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని అడ్డంపెట్టుకుని ప్రజలను మభ్యపెడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల రైతుల నడివిరుస్తుందని గత 40 రోజులుగా ఢిల్లీ సరిహద్దుల్లో ధర్నా చేస్తున్న రైతులన్ని పట్టించుకున్న నాధుడే లేదని కనీసం వారి బాధలు చూసి అయినా చర్చల పిలిచే వారికి అనుకూలంగా స్పందిచి వారికి అనుకూలంగా రైతు బిల్లు ని సవరించి చర్యలు చెయ్యాలని దేశానికి అన్నం పెట్టే రైతు ఇప్పుడు నడి రోడ్డున పడే పరిస్థితి లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని ప్రధాని నరేంద్రమోదీ కి భవిష్యత్తులో ప్రజలు తగినాబ్బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏడుకొండలు రవి హనుమంతరావు వెంకటేశ్వర్లు శ్రీను గోపి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదలకు సొంతింటి కల నెరవేరుతుంది




### ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు

**గుంటూరు. ప్రజాపాలన :** నరసరా వుపేట మండలం, రావిపాడు గ్రా మంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, నరసరావుపేట ఎమ్మె ల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరసరా వుపేట సబ్ కలెక్టర్ శ్రీవాస్ నపూర్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి పేదవాని సొంతింటి కలను సాకారం చేయటమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం. నాకంటూ సొంత స్థలం, సొంత ఇళ్లు ఉందని ప్రతి పేదవాడు గర్వంగా చెప్పుకునే రోజుల నిజం అవుతున్న తరుణం ఇది. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా.. అర్హత ఒక్కటే కొలమానంగా రాష్ట్రంలో జరుగుతున్న అతిపెద్ద పండుగ ఇది. పాదయాత్రలో.. ఇళ్లలేక ఇబ్బంది పడుతున్న పేదవాని బాధ ను తెలుసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి గారు అప్పుడే హామీ ఇచ్చారు. అందరికీ ఇళ్లు కట్టించి ఇస్తానని, భరోసా ఇచ్చి, నవరత్నాల పథకాల్లో పొందుపరిచారు. ఇచ్చిన మాటను నిజం చేస్తూ.. ఈ రోజు ఇళ పట్టాల పంపిణీ చేయటంతో పాటు, ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తున్నారు. సాంకేతిక, సామాజికంగా ఎంతో పురోగాభివృద్ధి సాధించుకుంటూ.. ఎంతో అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలో సొంత ఇళు లేకపోవటం అనేది బాధకలిగించే అంశం. ఈ బాధను కళ్లారా చూసిన వ్యక్తిగా, ఎన్ని ఆటంకాలు ఎదురైనా జగన్ మోహన్ రెడ్డి గారు.. ఈ రోజు పేదవానికి ఇళ్లు కల సాకారం చేయటం ద్వారా పేదవానికి కచ్చిత చిరునామాను అందిస్తున్నారు.

# అమ్మో పెట్రోల్ బంకులా అంటున్న ప్రజలు - పట్టించుకోని అధికారులు



**జగ్గయ్యపేట -(ప్రజాపాలన) :** జగ్గయ్యపేట పట్టణం శివారు ప్రాంతాలలో సుమారు ఏడు పెట్రోల్, డీజిల్ బంకులున్నాయి. వీటితో పాటుగా జగ్గయ్యపేట నియ్నెజక వర్గంలో మరిని పెట్రోల్,డీజిల్ బంకులున్నాయి. వీటిలో కొత్తవి బంకులు కూడా ఉన్నాయి. ప్రసార మాద్యమాలలో పలుచోట్ల పెట్రోల్ బంకులు వినియ్నెగదారులను ఏ విధంగా దోచుకుంటున్నారో కథనాలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో అటువంటి సంఘటనలు జగ్గయ్యపేట ప్రాంతంలోని ఒక్క పెట్రోల్ బంకు నుండి వినియ్నెగదారులు డబ్బులు చెల్లించినంత పెట్రోలు రాలేదని తక్కువ పెట్రోలు పంపు నుండి పెట్రోలు పోసారని వినియోగ దారులు బంకు సిబ్బందితో గొడవ పెట్టుకున్నట్లుగా సమాచా రం తెలుస్తుంది. ఈ విషయం సంబం దిత శాఖ అధికారులకు కొంత మంది సమాచారం చేరవే యటం జరిగింది. కాని సంబంధిత శాఖ అధికారులు స్పందన వెంటనే లేక పోవడం పట్ల ప్రజలలో ఆ శాఖ అధికారుల తీరుపట్ల పలు అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ బంకులో చిప్ లు పెట్టి ఆయిల్ తక్కువ వస్తున్న బం కుల పై ఏపి రాష్ట్ర ప్రభుత్వం కొర డాలు జులిపిస్తూ బంకులపై చర్యలు తీసుకుంటూ వినియోగదా రుల పట్ల జరుగుతున్న అన్యాయాల కు న్యా యం చేస్తుంది. జగ్గయ్యపేట ప్రాం తంలో తక్కువ పెట్రోలు వస్తున్నట్లు వినియోగదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పెట్రోల్ బంకులలో గల గాలి మిష న్లు వినియ్నెగదారులకు నిరుపయో గంగా ఉన్నాయని, బంకు ముందు బంకు నేమ్ బోర్డులలో రోజు వారీ పెట్రోల్ డీజిల్ రేట్ల పట్టిక వివరాలు ఉండటం లేదని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కొన్ని సంస్థలు పెట్రోల్ బంకులు ఆఫర్ల ను, లక్కీ డ్రాలను పెడుతూ విన్నర్ వివరాల ను ప్రకటించకపోవడం పట్ల వినియోగదారులకు బంకుల పట్ల విశ్వాసాలను కోల్పోతున్న పరిస్థితి ఏర్పడుతుంది. ఏది ఏమైన జగ్గయ్య పేట ప్రాంతంలో కొంత మంది విని యోదారులు మోసపోతు న్నామన్న ఆరోపణలు వాస్తవాలా కాదో సం బందిత శాఖా అధికారులు నిద్ర వీడి బంకుల విషయాలను నిగ్గు తేల్చాల్సి ఉందని, ప్రభుత్వం పట్ల వినియోగదా రులకు పెట్రోల్ బంకుల నుండి ఖచితమైన, క్వాలిటీ పెట్రోల్, డీజిల్ ని అందించేలా చూస్తారని పలువురు వినియోగదారులుప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతు కుటుంబాలను ఆదుకోవాలి




### -మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు ప్రజాపాలన న్యూస్ :** 27-12-2020న జాతీయ టిడిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని, ఇన్ పుట్ సబ్సిడీ, పంట భీమా, పంట నష్టం నవెూదు, కౌలు రైతులను ఆదుకోవ డంలో విఫలమైన వైసిపి ప్రభుత్వ తీరుకు నిరసనగా కర్నూలు పార్ల మెంట్ టిడిపి అధ్యక్షులు గౌ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారుతో పాటు ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు రైతు, తెలుగు మహిళలు, టీఎన్ఎస్ఎఫ్ విభాగం సభ్యులు అందరితో కలిసి స్థానిక ఎమ్మిగనూ రు పట్టణంలోని నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో రైతులపై వైసిపి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించి వారిని అన్ని విధాలా ఆదుకునే విధముగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీనివాస సర్కిల్ నుండి సోమప్ప సర్కిల్ వరకు (వయా ట్యాంక్ బండ్ రోడ్, పాల స్టోర్, ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్ మీదుగా) మిత్రపక్షాలైన సీపీఐ, సీపీఎం నాయకులతో కలిసి "" రైతులకు మద్దతు ధర వెంటనే - కల్పించాలి ఏ రైతులకు ప్రత్యేక నిధి అంతా - వైసిపి బూటకం ఏ పచ్చి కరువు వల్ల నష్టపోయిన రైతులను వెంటనే - ఆదుకోవాలి ఏ ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను వెంటనే - ఆదుకోవాలని "" నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించి సోమప్ప సర్కిల్ లో సభనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో బాపట్ల యుసిమాస్ విద్యార్థుల ప్రతిభ



**బాపట్ల, ప్రజాపాలన :** ఈ నెల 12,13 తారీకులలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన రాష్ట్రస్థాయి అబా కస్ పోటీలలో బాపట్ల యుసిమాస్ విద్యార్థులు పాల్గొని అవార్డులు సాధించారని సంస్థ డైరెక్టర్ రాజేం ద్ర ప్రసాద్ తెలిపారు. ఎంజీ రోడ్ లో ఉన్న యూసీమాస్ సంస్థ లో ఆదివారం బహుమతుల ప్రదానం కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ బి అశోకు కుమార్ , ఎస్ఐ వెంకట ప్రసాద్ పాల్గొని చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. అబాకస్ ద్వారా పిల్లల్లో మేధాశక్తి మరియు ఏకాగ్రత పెరుగుతుందని టౌన్ సిఐ బి.అశోక్ కుమార్ తెలిపారు. యుసిమాస్ విద్యార్థులకు గణితంలో ఉన్న ప్రతిభను చూసి పట్టణ సిఐ అశోక్ కుమార్ ముగ్దులయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ఎస్సై వెంకటప్రసాద్ బాపట్ల విద్యార్థులకి రాష్ట్రస్థాయిలో ఛాంపియన్ అవార్డు లభించడం గర్వకారణం అని అన్నారు. అవార్డులు అందుకున్న చిన్నారులను అభినందించారు. లక్ష్మి సాహితి కి జీ3 క్యాటగిరీ లో ఛాంపియన్ అవార్డు, శ్రీపవన్ కి ఈ3 క్యాటగిరిలో ఛాంపియన్ అవార్డు లభించగా, దామోదర్ శశాంక్ కృష్ణ రెండవ స్థానంలో సాత్విక్ మూడవ స్థానంలో మధు వంశీ కృష్ణ నాల్గవ స్థానంలో నిలిచారు అని సింధు, రిత్విక సాయి లకు మెరిట్ అవార్డులు లభించాయని డైరెక్టర్ స్మైలీ తెలిపారు. ప్రపంచ స్థాయి ఆన్లైన్ అబాకస్ పోటీలలో పాల్గొని రెండవ స్థానంలో నిలిచిన చిన్నారి రిత్విక సాయి ని ప్రత్యేకం గా అభినందించారు. సమస్త డైరెక్టర్లు రాజేంద్రప్రసాద్, స్మైలీ, కోర్స్ ఇన్స్ట్రక్టర్ ప్రత్యూషా, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు



**వేటపాలెం, ప్రజా పాలన :** వేటపాలెం మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ కె. కమలాకర్ అన్నారు ఆదివారం దేశాయిపేట ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి ఆ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన విలేకరులకు వెల్లడించారు.



## కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల పోటెత్తారు

వెల్గటూర్, డిసెంబర్ 27 ( ప్రజాపాలన) : వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ధనుర్మాసం ఆదివారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో గోదావరి పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి దర్శించుకున్నారు. ముఖ్యంగా మల్లన్న దేవత పట్నాల కోసం ఒగ్గు కళాకారులతో కలిసి ఇంటి నుండి మల్లన్న దేవున్ని తీసుకొని వచ్చి గోదావరి పుణ్య స్నానం ఆచరించిడం అనాదిగా వస్తున్న ఆచారం. భక్తులు ఎవరి గృహమందు వారు పట్నాలు వేసి బోనాలు చెల్లించుకోవడం సంప్రదాయంగా వస్తున్న ఆచారంలో భాగంగా కోటిలింగాల లో అధిక రద్దీ ఏర్పడింది. కొందరు భక్తులు గోదావరి దగ్గర బోనాలు చెల్లించుకున్నారు. ప్రత్యేకంగా గంగా మాత కు తెప్పలను విడిచిపెట్టి కొబ్బరికాయలు కొట్టి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వెల్గటూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

**లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా మద్ది మురళి, కార్యదర్శిగా వైద్య వెంకటేశ్వర్లు**



వెల్గటూర్, డిసెంబర్ 27 (ప్రజాపాలన): వెల్గటూర్ మండల లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ కమిటీ జోన్ చైర్మన్ సామ ఎల్లారెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు గా మద్ది మురళీధర్, కార్యదర్శి గా వైద్య వెంకటేశ్వర్లు,కోశాధికారి గా గట్ల రాజేందర్, ఉపాధ్యక్షులుగా సిరిపురం తిరుపతి, నోముల వెంకటరెడ్డి, పి.ఆర్.ఓ గా నక్క సురేష్,మెంబర్ షిప్ చైర్మన్ గా గోళి వంశీ, క్లబ్ సర్వీస్ చైర్మన్ గా బందెల నరేష్, ఎల్సిఎఫ్ కో ఆర్డినేటర్ గా రేణిగుంట ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో. స్పాన్సర్ క్లబ్,లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు గడ్డం లింగారెడ్డి పాల్గొన్నారు.

### పిజి చదివిన అంధునికి అండగా నిలిచిన ఎంపి రంజిత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27 ( ప్రజాపాలన ) : పిజి వరకు చదివి ఉద్యోగం లేక అవస్థలు పడుతున్న అంధుడగు మునియప్పకు జీవిత భరోసా కల్పించాడు చేవెళ్ళ ఎంపి జి.రంజిత్ రెడ్డి. ఆదివారం హైదరాబాదులోని ఎంపి ఇంటి అడ్రెస్ ను వెతికి చేరుకున్నాడు మునియప్ప. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలానికి చెందిన మునియప్ప స్వగ్రామం జీవన్గి. ఎంపిని చూడగానే మునియప్ప సంతోషం రెట్టింపయ్యింది. ఎంపి మునియప్ప బాగోగుల గురించి ఆరా తీసిన అనంతరం, తన గోడును వినిపించాడు. అందుకు ఎంపి సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ పౌసుమి బసుకు ఫోన్ చేసి వికలాంగుల కోటాలో ఉద్యోగ అవకాశం ఉంటే వెంటనే నియమించాలని సూచించారు.


# ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


# ఉపాధ్యాయుల చలో హైదరాబాద్ (మహాధర్నా)ను విజయవంతం చేయండి




మధిర, డిసెంబర్ 27, ప్రజాపాలన : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 29న,హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే "మహాధర్నా"ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ %ఖూాజ% నాయకులు ఆర్.లక్ష్మణరావు, వై.కోటా రెడ్డి, వి.చంద్రశేఖర్ విలంవ్రనిచ్చారం. మహాధర్నా విజయవంతం కావాలని కోరుతూ ఆదివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయం వద్ద మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2018 మే నెలలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్క సమస్యా నేటి వరకు అమలు కాలేదన్నారు. పొరుగు రాష్ట్రం లో ఇప్పటికే 27% ఇంటీరియం రిలీఫ్ ఇచ్చారని,ప్రతినెలా పదోన్నతులు ఇస్తున్నారని, ధనిక రాష్ట్రం అని చెబుతున్న తెలంగాణలో ఉద్యోగ ఫ్రెండ్లీ అని చెప్పిన ప్రభుత్వం ఏ సమస్యా పరిష్కారం చేయనందునే మండల, జిల్లా స్థాయిల్లో నిరసన తెలియజేశామని, ప్రభుత్వ వైఖరిలో మార్పు రానందున ఈ నెల 29న, హైదరాబాద్ లో వేలమంది ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లి%ూఖుఖీ% మధిర,ఎర్రుపాలెం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వినోదరావు, షేక్ నాగూర్ వలి,బి.నాగరాజు సీనియర్ నాయకులు తాళ్ళూరి ఆంజనేయులు, భీమశంకరరావు,లాల్ అహ్మద్, ఇబ్రహీం, కొండలరావు, స్వర్గం, శివాజీ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల అడుగు జాడలు నడుచుకుంటున్న బీజేపి నేతలు



బాలాపూర్ : ప్రజాపాలన : బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ కుర్మలగుడా గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు టేకుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్, జ్యోతిరావుపూలే మహనీయుల జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి బిజెపి మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు హాజరై. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహనీయుల జాతర జరుపుకోవడానికి బాధ్యత నేటి పాలకులపై ఉందన్నారు. ఆదివారం నాడు కురుమల గూడా గ్రామంలో అంబేద్కర్, జ్యోతి రావు పూలే పీడిత వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత వల్లే బడుగు, బలహీన వర్గాలకు దేశ స్వాతంత్ర్య ఫలాలు అందుతున్నాయని చెప్పారు. చదువుతోనే దేశాభివృద్ధి చెందుతుందని విద్యాభివృద్ధికి ఏనలేని కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అన్నారు. ఆ మహనీయులు అడుగుజాడల్లో నడవాలినీ వాళ్లని మనం స్మరించుకునే ముందుకు అడుగేస్తున్న ఏ పార్టీలో నైనా సైనికుల పని చేస్తారని కాలనీ వాసులతో శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, జీఎస్ దొడ్డి మల్లికార్జున్, సిహెచ్ లింగయ్య, బంగారి బాబు, తిరుపతి సంతోష్ ముదిరాజ్, వి. శంకర్ చారి, బొద్రవోని జంగయ్య, జి. సాయిబాబా,వి నరేష్,, సి నాగరాజు,బి. మహేందర్, జే భాస్కర్ యాదవ్, ఎం డి అజీమ్, కరీం సహ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి మాజీ అధ్యక్షులు మాధవరం బిమ్ రామ్ చిత్రపటానికి నివాళులు



బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ మాధవరం భీమ్ రావ్ స్వర్గస్తులైనారు. పార్టీ అభివృద్ధి కొరకు వారి సేవలను స్మరిస్తూ, బిజెపి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు సామ సంజీవ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి, బిజెపి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి దొడ్డి మల్లికార్జున్, మహిళ మోర్చ అధ్యక్షురాలు మమత ఆనంద్ రావు, కార్పొరేటర్ అనిత రాణి ప్రభాకర్, మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ జగదీశ్వరరాజు, ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు దేశాపక జగన్ , గ్యార ప్రభాకర్, అంతడ్పుల మహేందర్ , యాదయ్య , సురేందర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, సాయి, సంతోష్, రాహుల్, రాజ్ కుమార్, విజయ్ ,అక్షయ్, తదితరులు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గాండ్ల వేణు:అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్



కరీంనగర్ డిసెంబర్ 27 (ప్రజాపాలన): నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్.ఎస్.ఎఫ్) నూతన కార్యవర్గానికి ద్వితీయ ఆవిర్భావ సభ వేదికగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా కరీంనగర్ కి చెందిన గాండ్ల వేణు ని సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు ఎన్.ఎస్. ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ తెలియజేశారు. దానికి సంబంధించిన నియామక పత్రాన్ని ఆదివారం రోజున వేణు కు అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నాయకులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## పగిడిపల్లి విజయమ్మ ఆధ్వర్యంలో వీధులు శుభ్రం

మధిర, డిసెంబర్ 27, ప్రజాపాలన : ప్రతి ఆదివారం పది గంటల పదినిమిషాల కార్యక్రమములో భాగంగా ఒకటవ వార్డ్ కాన్సిలైర్ శ్రీమతి పగిడిపల్లి విజయమ్మ గారి అద్వరియంలోవీదులను శుభ్రంచేసి కాలువల్లో బ్లీచింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు మరియు పగిడిపల్లి కాశీ రావు నరేష్ ఏపూరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు గ్రామంలో సీతారామాంజనేయ భక్త సమాజం వారిచే భజన కార్యక్రమం



మధిర, డిసెంబర్ 27, ప్రజాపాలన : మధిర మండల పరిధిలో మాటూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవ ఆలయం లో 28-12- 2020 శ్రీమాన్ కపిలవాయి సత్యనారాయణ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం భాగంగా ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం మరియు లిపసుపులేటి. పుణ్యవతి ఆధ్వర్యంలో లో సీతారామాంజనేయ భక్త సమాజం వారిచే భజన కార్యక్రమం జరుగునులి తదుపరి ఎనిమిదిన్నర గంటల నుండి 9 గంటల వరకు అయ్యప్ప స్వామి వారి పూజా కార్యక్రమం జరుగును తదుపరి ఇరుముడి కార్యక్రమం ప్రారంభోత్సవం కావున కావున భక్తులందరూ విచ్చేసి ఇ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము.

## పలు శుభకార్యాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర, డిసెంబర్ 27, ప్రజాపాలన :మధిర మండల మరియు పట్టణ పరిధిలో పలు శుభకార్యాలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు. మొదటిగా కృష్ణాపురం గ్రామంలో మచ్చా శరత్ గారి కూతురి అన్నప్రసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మధిర పట్టణం లో టిఆర్ఎస్ నాయకులు పళ్ళ పోతుల ప్రసాద్ (%ూా%) గారి మనవరాలి ఓ నీల అలంకరణ వేడుకకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరరావు, మధు రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రావు శ్రీనివాస రావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాసరావు, ఎన్నం శెట్టి అప్పారావు, కనుమూరి వెంకటేశ్వర్లు, కపిలవాయి జగన్ మోహన్ రావు, పరీసా శ్రీనివాసరావు, రామాలయం చైర్మన్ దొడ్డ మురళి,ఆవుల రాము, ఉంగరాల శ్రీనివాసరెడ్డి, మధిర టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కోనా నరేందర్ రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు వాల్మీకి పవన్,మధిర మండల యువజన అధ్యక్షులు అబ్బూరి రామన్ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# 50కేజీల బియ్యం వితరణ



పాలేరు ఖమ్మం రూరల్ డిసెంబర్ 27 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా రూరల్ మండలం49వ డివిజన్ కు చెందిన మసీదులోపని చేస్తున్న మొల్ సాబ్. కు ఆ డివిజన్ టిఆర్ఎస్ నాయకులు 50%న్రె% బియ్యం వితరణ. ఈ రోజు మన డివిజన్ కు చెందిన మసీద్. లో పని చేస్తున్న మొల్ సాబ్. గారి భార్య అనారోగ్యం తో బాధపతున్న విషయం తెలుసుకున్న డివిజన్ తెరాస నాయకుల్ను. వారి కుటుంబ కు 50కేజీల. బియ్యం ను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దామల రవి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు బట్టపోతుల.సతీష్,గంగిసర్పా కొండలు,బత్తుల ఉపేందర్, పాసినీ కృష్ణ, చల్లగుండ్ల అప్పారావు, కోలా సత్యనారాయణ, , %ంఎ% హిమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సిగరెట్‌తో ప్రాణాలకే చేటు

ధూమపానం ప్రాణాలకు చేటుగా మారుతోంది. టెన్షన్ తట్టుకోలేక కొందరు...రిలాక్స్ కోసం మరికొందరు పొగతాగుతున్నారు. పొగరాయుళ్లకే కాదు...వారికి సమీపంలో ఉండే వాళ్లకూ ప్రమాదకరంగా మారుతోంది. ఒక సిగరెట్‌తోనే ప్రాణం పోతుందా? అంటూ అనేక మంది వాటికి అలవాటు పడి కేన్సర్ ముప్పున పడుతున్నారు. సాధారణంగా 15 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న యువతలో పొగతాగేవాళ్లు ఎక్కువగా ఉంటున్నారని వైద్యులు తెలిపారు. పొగరాయుళ్లలో 32 శాతం మంది ఈ వయస్సు వాళ్లేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ధూమపానం వల్ల 32 నుంచి 40 సంవత్సరాలలోపు వాళ్లలో 30 శాతం మంది కేన్సర్‌బారిన పడుతున్నారు. రిలాక్స్ కోసం 34 శాతం మంది టెన్షన్ తట్టుకోలేక 35 శాతం మంది, స్టైల్ కోసం 10 శాతం మంది సిగరెట్ తాగుతున్నట్లు వైద్యులు వివరించారు. వందమంది యువతుల్లో 10 శాతం మంది రెగ్యులర్‌గా సిగరెట్ తాగుతున్నారని, అందులో 21 శాతం మంది అప్పుడప్పుడు స్మోకింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధూమపానం వల్ల గొంతు, జీర్ణాశయం, పెదవులు, నాలుక, నోరు, స్వరపేటిక, కిడ్నీ, మూత్రాశయం కేన్సర్ల బారిన పడే వాళ్ల సంఖ్య పెరుగుతోందని వైద్యులు పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో తాగితే శిక్ష

బహిరంగంగా ధూమపానం చేసిన వారికి రూ.100 నుంచి రూ.200 దాకా జరిమానా విధించొచ్చు. సిగరెట్ తాగాలని ప్రచారంచేస్తే తొలివిడతగా రూ.1000 జరిమానా, రెండేళ్లజైలుశిక్ష, రెండోసారి తప్పు చేస్తే ఐదేళ్లవరకు జైలుశిక్ష, 5వేల జరిమానా విధిస్తారు. పొగాకు ఉత్పత్తులను హెచ్చరికలులేకుండా విక్రయిస్తే ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా. విద్యాసంస్థలకు 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం నిషేధం.

నిషేధమా...నివేక్కడా....

బహిరంగ ప్రదేశాలు, కొన్ని ముఖ్యమైన కార్యాలయాల్లో ధూమపానం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టం కూడా అమల్లో ఉంది. కానీ అది ఆచరణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. తొమ్మిదేళ్ల నుంచి ధూమపానం నిషేధ చట్టం అమల్లో ఉన్నప్పటికీ పెద్దగా పట్టించుకోవడం లేదు.

సిగరెట్ తాగితే....!!

ఒక సిగరెట్ తాగితే 4200 విషవాయువులు శరీరంలోకి వెళ్తాయి.
15 శాతంసిగరెట్లు, 45శాతం బీడీ లు, 30 శాతం సిగార్లు తాగుతున్నారు.
పొగతాగడం మానుకుంటామని కౌన్సెలింగ్‌కు వస్తున్న వారు 35 సంవత్సరాలు దాటిన వారే ఉంటున్నారు.
పొగతాగేవారిలో గుండె సమస్యలు అధికంగా ఉంటున్నాయి.
పొగబారిన పడుతున్నవారిలో మహిళలు, పిల్లలు కూడా ఉంటున్నారు.
ప్రపంచంలో పొగ తాగటం వల్ల ప్రతి ఎనిమిది సెకన్లకూ ఒకరు చనిపోతున్నారు.
పొగతాగడం వల్ల పక్కన వారికీ ప్రమాదమే.
గర్భిణులు ధూమపానం చేయడం వల్ల పుట్టబోయే బిడ్డలకు ప్రమాదమే.
ఛాతివైద్యం కోసం వచ్చి మృతి చెందుతున్న వారిలో 50 శాతం మంది పొగ తాగేవారే ఉంటున్నారు.

ఇలా చేస్తే...

సిగరెట్ మానేయాలనుకుంటే ఈరోజే ఆ పని మొదలు పెట్టాలి
సిగరెట్ తాగాలనిపించినప్పుడు చూయింగ్‌గమ్, చాక్లెట్స్ వాడాలి.
సిగరెట్ ఆలోచన వచ్చినప్పుడు ఆ ధ్యాసను మరో వైపు మార్చాలి.
సిగరెట్‌పై ధ్యాస పోకుండా ధ్యానం, యోగా లాంటివి చేయాలి.
పొగ తాగడాన్ని తగ్గించుకోలేక పోతే ఫార్మాకో థెరపీ తీసుకోవాలి.



## నెలకు 5 రోజులపాటు ప్రత్యేకమైన ఆహారం



మందులు, ఇంజెక్షన్ల గొడవ లేకుండా సహజ పద్ధతులతో మధుమేహాన్ని తగ్గించే ఓ కొత్త పద్ధతిని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. నెలలో 5 రోజులపాటు ఆహార నియమాలు పాటించడం ద్వారా టైప్-1, టైప్-2 మధుమేహ ఇబ్బందులనుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. అందులో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు తక్కువ మొత్తంలో ఉండడంతోపాటు ఆరోగ్యకరమైన ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయన్నారు. ఫాస్ట్ మిమికింగ్ డైట్(ఎఫ్ఎండీ)గా వ్యవహరించే ఈ ఆహారం ముఖ్య ఉద్దేశం ఓవైపు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తూ..శరీరాన్ని మాత్రం ఉపవాసం చేస్తున్న భ్రమలో ఉంచడమేనని తెలిపారు. ఈ తేలికపాటి ఆహారపదార్థాలు శరీరంలోకి చేరినా జీర్ణవ్యవస్థలో పేరుకుపోయే అవకాశం ఉండదని కాలిఫోర్నియా వర్సిటీ పరిశోధకులు వివరించారు. ఉపవాసంవల్ల కలిగే ప్రయోజనాలను దీంతో పొందొచ్చని, ఇది శరీరంలోని వివిధ వ్యవస్థల పనితీరును మెరుగు పరుస్తుందని చెప్పారు. క్లోమగ్రంథి కణాలను ప్రేరేపించి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈమేరకు ఎలుకలు, మానవ కణాలపై జరిపిన పరిశోధనలో సానుకూల ఫలితాలు సాధించినట్లు లాంగెవిటీ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వాల్టర్ తెలిపారు.

## రోజూ 3 గంటలు టీవీ చూస్తే మధుమేహ ముప్పు



రోజుకు 3 గంటలపాటు టీవీ చూడడం లేదా స్మార్ట్ ఫోన్, టాబ్లెట్‌తో ఆడే పిల్లలు భవిష్యత్తులో మధుమేహ బాధితులుగా మారే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం హెచ్చరించింది. గంటల తరబడి స్క్రీన్‌ను చూడడంవల్ల అనారోగ్యాల ముప్పు పెరుగుతుందన్నారు. శరీరంలో కొవ్వు పేరుకుపోవడం, ఇన్సులిన్ నిరోధకత, రక్తంలో చక్కెర శాతాన్ని నియంత్రించే హార్మోన్ విడుదలపై ప్రభావం తదితర దుష్పరిణామాలు ఎదురవుతాయని లండన్ శాస్త్రవేత్తలు వివరించారు. ఈమేరకు యూకే వ్యాప్తంగా 9-10 ఏళ్ల వయసున్న 4500 మంది పిల్లలను పరీక్షించి ఈ విషయాన్ని నిర్ధారించుకున్నట్లు తెలిపారు.

## తుమ్మును ఆపితే మరణమే?



నోటి నుంచి అకస్మాత్తుగా అతి వేగంతో వచ్చే తుమ్మును ఆపితే కొన్ని సందర్భాలలో ప్రాణం పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తుమ్ము ద్వారా శక్తివంతమైన గాలి బయటకు వస్తుందనీ, దీనిని ఆపితే తుమ్ములోని గాలి బుడగలు గుండె, మెదడు కణజాలంలోకి ప్రవేశించి వెంటనే మరణం సంభవించవచ్చని వారు హెచ్చరిస్తున్నారు. మామూలుగా తుమ్ము అనేది అశుభశూచకంగా భావించి దీన్ని బయటకు రాకుండా అడ్డుకుంటారనీ, ఇలా అడ్డుకోవడం అనేది వారి మరణాన్ని వారే ఆహ్వానించుకోవడం అని నిపుణులు చెబుతున్నారు. తుమ్ముద్వారా బయటకు వచ్చే శబ్దం ఇతరులను ఇబ్బంది పెడుతుంది అనుకుంటే నోటిక ఏదైనా అడ్డు పెట్టుకుని తుమ్మాలని వారు సూచిస్తున్నారు. అంతే తప్ప దాన్ని ఆపే ప్రయత్నం చేయడకూడదని వారు సూచిస్తున్నారు.

## పాదరక్షలతో అనారోగ్యం?



అనారోగ్యానికి రకరకాల కారణాలను కనుగొన్న పరిశోధకులు ఇప్పుడు సరైన పాదరక్షలు ధరించకపోతే అనారోగ్యం బారినపడక తప్పదని అంటున్నారు. పాదరక్షల వలన కలిగే సమస్యల గురించి ఇటీవల ఓ పరిశోధన నిర్వహించారు. సుమారు మూడు వేల మంది మీద వీరు అధ్యయనం నిర్వహించారు. వీరిలో చాలా మంది తమ పాదాలకన్నా పెద్దవో చిన్నవో ఉన్న చెప్పులను వేసుకుంటున్న వారే! దీని వలన వారి ఆరోగ్యంలో వస్తున్న మార్పులను చూసి పరిశోధకులు ఆశ్చర్యపోయారు. తమ పాదాల కన్నా తక్కువ ఉండే చెప్పులను వేసుకునే వారు పలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్టు వీరు గుర్తించారు. నడుస్తూ నడుస్తూ తరచూ అదుపు తప్పి పడిపోవడం, పాదాల నొప్పులు, నడకలో మార్పులు తదితర సమస్యలను గుర్తించారు. ఈ సమస్యలే భవిష్యత్తులో ప్రాణాంతకం కావచ్చని వీరు హెచ్చరిస్తున్నారు. పాదరక్షల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందే! అని వారు సూచిస్తున్నారు.

## మధ్యవయస్కుల్లో 8శాతం మగాళ్లకు మధుమేహం



ఆహార అసమతుల్యత వల్ల దేశంలోని మధ్యవయస్కులు వ్యాధుల బారిన పడుతున్నారు. 15-49 మధ్య వయసున్న దాదాపు 8శాతం మంది పురుషులు, 5.8 శాతం మహిళలు మధుమేహంతో బాధపడుతున్నారని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అంతేకాకుండా, 2015-16 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-4 ప్రకారం 13.6 శాతం పురుషులు, 8.8 శాతం మహిళలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, 13శాతం మంది హైపర్ సెన్సిటివిటీతో ఇబ్బందిపడుతున్నారని కేంద్ర ఆరోగ్య సహాయ మంత్రి అనుప్రియా పటేల్ రాజ్యసభలో సమాధానమిచ్చారు.

## అల్సర్లకు విరుగుడు

ఆకలిగా ఉంటుంది.. ఏదైనా తింటే ముద్ద గొంతు దిగదు. మమకారం కొద్దీ కాస్త కారం తిన్నామా.. అంతే కడుపులో మంట. పుల్లటి తేన్పులు.. ఛాతీలో నొప్పి.. ఈ ఇబ్బందులన్నీ అల్సర్ల కారణంగానే వస్తాయి. కడుపులో అల్సర్లను ఇంటి వైద్యం ద్వారా అరికట్టవచ్చు. ఒక కప్పు మెంతికూర ఆకులను నీళ్లలో ఉడికించాలి. వాటిలో కొద్దిగా ఉప్పు కలపాలి. నీటిని వడగట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే అల్సర్లు తగ్గుముఖం పడతాయి. క్యాబేజీ రసం తాగడం వల్ల కడుపులోని అల్సర్లు తగ్గిపోతాయి. ఈ రసాన్ని రాత్రి పడుకోబోయే ముందు తాగాలి.

అడపాదడపా అరటిపండ్లు ఆరగించాలి. బనానాలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ పదార్థాలు అల్సర్లను అరికడతాయి. కడుపులో మంట తగ్గించడంలో తేనె బాగా ఉపయోగపడుతుంది. ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్ తర్వాత గ్లాసెడు నీళ్లలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి తీసుకుంటే మంచి గుణం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు అల్సర్లను తగ్గిస్తాయి. పల్చటి మజ్జిగ

## ఆర్థరైటిస్‌కు దీటైన వైద్యం



శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో జీవక్రియల మార్పుల వలన, జన్యుపరమైన మార్పుల వలన వచ్చు కీళ్లజబ్బులలో రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఒకటి. ప్రపంచంలో 0.5 నుంచి 1 శాతం వరకు ఈ జబ్బుతో బాధపడుతున్నారు. 15 ఏళ్లలోపు వయస్సు గల వారిలో ఈ జబ్బు రావడం చాలా అరుదు. 20 నుంచి 80 సంవత్సరాల మధ్య వయస్సు వారిలో వచ్చే అవకాశం చాలా ఎక్కువ. పురుషుల్లో కన్నా స్త్రీలలో మూడింతలు అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది.

కారణాలు

శరీరంలోని జీవక్రియల అసమతుల్యత వల్ల, రోగనిరోధక వ్యవస్థలోని మార్పుల వల్ల జబ్బు వస్తుంది. దీనితో పాటు శారీరక, మానసిక ఒత్తిడి కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. మానసిక ఒత్తిడి వల్ల జన్యుపరమైన మార్పులు సంభవించి ఈ జబ్బు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎవరైతే సరైన ఆరోగ్య పద్ధతులు పాటించని వారు, దూమపానం, మద్యపానం తీసుకునే వారిలో ఈ జబ్బు వచ్చే అవకాశం ఉంటుంది.

లక్షణాలు

ఈ కీళ్ల జబ్బు వల్ల కీళ్లలో సైనోవియల్ మెంబ్రేన్ దెబ్బతింటుంది. కీళ్లలో అనవసరమైన ఫైబ్రస్ టిష్యూ పేరుకుపోతుంది. దానిని ప్యానస్ అంటారు. ఈ ప్యానస్ అనే చెడు పదార్థం వల్ల కీళ్లలో కార్టిలేజ్ దెబ్బతింటుంది. కీళ్లలో వాపులు తరచుగా వస్తూపోతూ ఉంటాయి. ఈ జబ్బులో లక్షణాలు కొన్నిసార్లు అధికం కావడం, తాత్కాలికంగా ఉపశమనం లభించడం జరుగుతుంది. లక్షణాలు అధికమైనపుడు జ్వరం, కీళ్లలో వాపులు, కీళ్లు ఎరుపెక్కడం, కీళ్లు బిగుసుకుపోవడం, తీవ్రమైన నొప్పి, కదలికలు తగ్గిపోవడం, ఆకలి తగ్గిపోవడం జరుగుతుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో చేతి మణికట్టు కీళ్లు, చేతి వేళ్లు, మోచేతి కీళ్లు, మోకాళ్లు ఎక్కువగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఈ ఆర్థరైటిస్‌లో కేవలం కీళ్లు దెబ్బతినడమే కాకుండా శరీరంలో ఇతర అవయవాలు కూడా దెబ్బతింటాయి. ఊపిరితిత్తులలోని పైపొర, గుండె పైపరొ, దెబ్బతినే అవకాశం ఉంటుంది. తద్వారా గుండెనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. తరచుగా ఊపిరి తిత్తుల్లో ఇన్‌ఫ్లమేషన్ కారణంగా తుమ్ములు రావడం, దగ్గురావడం జరుగుతుంది. రక్త కణాల సంఖ్య పడిపోయి ఎనీమియాకు కారణమవుతుంది. ప్లీహం వాపుకు గురవు తుంది. కళ్లు, నోరు పొడిబారిపోవడాన్ని జోగ్రెన్ సిండ్రోమ్ అంటారు. చర్మం కింది భాగంలో గుళికల్లాంటి ఆకారాలు ఏర్పడతాయి. వీటిని రుమటాయిడ్ నొడ్యుల్స్ అంటారు.

వ్యాధి నిర్ధారణ

రక్తంలోని యాంటీబాడీస్ కనుగొనే పరీక్ష రుమటాయిడ్ ఫ్యాక్లటర్(ఆర్ఏ) పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. అలాగే యాంటీ సీసీపీ, యాంటీ సిట్రులినేటెడ్, పెప్టైడ్ పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు. కీళ్లను ఎక్స్‌రే తీయించి ఎముకలలో ఎరోషన్స్ గుర్తించి నిర్ధారించవచ్చు. సాధారణ పరీక్షలు సీబీపీ, ఈఎస్ఆర్, సీఆర్‌పీ పరీక్షలు కూడా వ్యాధి నిర్ధారించడంలో సహాయపడతాయి.

జాగ్రత్తలు

కీళ్లజబ్బులు బారినపడకుండా ప్రతిరోజు వ్యాయామం చేయాలి. సరియ్యైన పోషకాహారం తీసుకోవాలి. ఎలాంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజు యోగా, ధ్యానం చేయాలి.

హోమియో వైద్యం

రోగి మానసిక, శారీరక లక్షణాలను అనుసరించి హోమియో వైద్యం ఇవ్వడం జరుగుతుంది. లెడంపాల్, బ్రయోనియా, రస్టాక్స్, కాల్చికమ్, బెంజోయిక్ ఆసిడ్, కాలిమూర్, పల్సటిల్లా తదితర మందులు ఉపకరిస్తాయి.

## క్షయను వేగంగా గుర్తించే రక్తపరీక్ష

ఏటా వేలాది ప్రాణాలను హరిస్తున్న క్షయ వ్యాధిని వేగంగా నిర్ధారించే సరికొత్త రక్తపరీక్షను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. వ్యాధి నిర్ధారణతో పాటు, వ్యాధి తీవ్రతనూ ఈ పరీక్షతో తెలుసుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరీక్షలతో టీబీ నిర్ధారణకు రోజులు, వారాల తరబడి సమయం పడుతోందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు కోటి మంది టీబీ బారిన పడుతుండగా, 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజా రక్తపరీక్ష ద్వారా టీబీని గంటల వ్యవధిలో గుర్తించి, వ్యాధి విస్తరణకు అడ్డుకట్ట వేయవచ్చని అరిజోనా యూనివర్సిటీ పరిశోధకుడు టోనీ హూ పేర్కొన్నారు.



# లిప్‌స్టిక్...హెల్త్‌కు ట్రబుల్

అమ్మాయిలకు పెదవులపై లిప్‌స్టిక్ పూయనిదే మనస్సు ప్రశాంతంగా ఉండదు. హ్యాండ్ బ్యాగ్‌లో లిప్‌స్టిక్ బాటిల్ లేనిదే బయట అడుగు పెట్టరు. యువతులు, పిల్లలు ఇలా అన్ని వయస్సుల వారు లిప్‌స్టిక్‌పై యమ ఆసక్తి చూపుతున్నారు. కొన్ని రకాల లిప్‌స్టిక్‌ను ఎడాపెడా పెదవులపై రుద్దేస్తుండడంతో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. ప్రస్తుతానికి లిప్‌స్టిక్ అందం కోసం పెట్టుకున్నప్పటికీ రాను రానూ తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లిప్‌స్టిక్‌ను ఎక్కువ సార్లువినియోగించిన వారు పలు అనారోగ్య సమస్యలతో వైద్యులను ఆశ్రయిస్తున్నారు. చాలా మంది అమ్మాయిలు లిప్‌స్టిక్‌ను తమకు తెలియకుండానే మింగేస్తున్నారు. లిప్‌స్టిక్‌ను పెదవులపై రుద్దినప్పుడల్లా.. అది కడుపులోకి పోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రో జుకు 12 నుంచి 15 సార్లు పూసే అమ్మాయిల్లో 8.7 మిల్లిగ్రామ్‌ల లిప్‌స్టిక్‌ను మింగేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. పెదవులు ఎండినట్లు అనిపించిన ప్రతిసారీ నాలుకతో తడుపుకోవడం సర్వసాధారణం. అప్పుడు పెదవులకున్న లిప్‌స్టిక్ వాళ్లకు తెలియకుండానే కడుపులోకి పోతుందని వైద్యులు వివరించారు. అలాగే కాఫీ, టీ, జ్యూస్, నీళ్లు తాగినప్పుడు లిప్‌స్టిక్‌ను మింగేస్తున్నారని, అలాగే లిప్‌స్టిక్‌ను పూర్తిగా తొలగించకుండా భోజనం చేస్తున్నారని, దీం తో చాలా ఎక్కువగా లిప్‌స్టిక్ కడుపులోకి చేరుతుంద ని డాక్టర్లు పేర్కొంటున్నారు. లిప్‌స్టిక్‌లో సీసం ఉండడంతో అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు తెలిపారు. కొంత మంది తమ డ్రెస్‌ను బట్టి రకరకాల లిప్‌స్టిక్ కలర్స్‌ను వాడుతున్నారు. ఇది వారి ఆరోగ్యంపై మ రింత ప్రభావం చూపుతోందని వైద్యులు చెబుతున్నారు.

నెలకు రెండు, మూడు కేసులు...

లిప్‌స్టిక్‌ను ఎడాపెడా వాడేవారు.. అది పూయనిదే బయటికి వెళ్లలేని వారు.. అప్పటికి అందంగా కనిపించాలని అనుకుని లిప్‌స్టిక్ వాడేవారు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఇలా అనారోగ్య సమస్యలతో నెలకు ఇద్దరు, ముగ్గురు తమ ను సంప్రదిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఎక్కువ మంది జీర్ణకోశ వ్యా? ధులకు సంబంధించిన సమస్యలతో వస్తున్నారని డాక్టర్లు చెబుతున్నారు. పరీక్షలు చేసే ముందు వారు వినియోగించే ఆహార పదార్థాలు, ఇతర వస్తువులపై ఆరా తీయడంతో అస లు విషయం బయట పడుతోందని డాక్టర్లు పేర్కొంటున్నారు. దీనివల్ల భవిష్యతలో తీవ్ర అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే ముప్పు ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ముమ్మందు ముప్పే....



లిప్‌స్టిక్‌వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి. కొన్ని రకాల లిప్‌స్టిక్‌ల్లో 10 పీపీఎం సీసం ఉంటోంది. ఇంతస్థాయిలో సీసం ఉంటే ప్రమాదకరం. 0.1 పీపీఎం వరకు సీసం ఉంటే పర్వాలేదు. కానీ ఎక్కువ స్థాయిలో ఉంటే చాలా ముప్పు. లిప్‌స్టిక్‌లో సీసం పెరిగిందని ఎఫ్‌డీఏ హెచ్చరించింది. లిప్‌స్టిక్ ఎక్కువగా వాడడం వల్ల నరాలకు సంబంధించిన జబ్బులు, మూత్రపిండాలు, ఎముకలు, కేన్సర్‌వంటి వ్యాధులొచ్చే అవకాశముంది. మరి కొందరికి గైనిక్ సమస్యలూ వస్తాయి.

- డా.సుమిత కౌర్,
జనరల్ ఫిజీషియన్, కాంటినెంటల్ ఆస్పత్రి

జీర్ణకోశ సమస్యలు...

లిప్‌స్టిక్ కడుపులో చేరిన వెంటనే ఇబ్బంది కలిగించదు. నె మ్మదిగా దాని ప్రభావం జీర్ణకోశ వ్యవస్థపై చూపుతోంది. లిప్‌స్టిక్ మింగిన వారికి ఇరిటేబుల్ వంటి ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. లిప్‌స్టిక్‌ను వాడే మోతాదు, సంఖ్యను బట్టి అనారోగ్య సమస్యల తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రోజుకు మూడు సార్ల కంటే ఎక్కువగా లిప్‌స్టిక్‌ను వినియోగించొద్దు.

- డాక్టర్ అమర్‌నాథ్,
గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు, కేర్ ఆస్పత్రి

# మాయదారి జబ్బు మెండికేస్తోంది

విస్తరిస్తున్న ఎండీఆర్ టీబీ ఫ రెట్టించిన శక్తితో బ్యాక్టీరియా ఫ నిర్లక్ష్యం, మందులు వాడకపోవడమే..!

చెస్ట్ ఆస్పత్రికి క్షయ బాధితుల తాకిడి ఫ ఏడాదికి నాలుగు వేల మంది అడ్మిట్ ఫ 30 వేల మందికి ఓపీ చికిత్సలు

నగరం మీద క్షయ మళ్లీ దాడి చేస్తోంది. జబ్బు నిర్ధారణలో ఆలస్యం, మందుల వాడడంలో నిర్లక్ష్యం కారణంగా వేగంగా విస్తరిస్తోంది. జబ్బు కొన్ని సార్లు మందులకు కూడా నయం కాకుండా రోగిని ముప్పుతిప్పలు పెడుతోంది. ఫలితంగా వ్యాధితో మరణించే వాళ్ల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రతి నెలాచెస్ట్ ఆస్పత్రికి వచ్చే టీబీ రోగుల సంఖ్య పెరుగుతోంది. మందులకు లొంగని కేసులు (ఎండీఆర్ టీబీ) ఎక్కువగా వస్తున్నాయని వైద్యులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీబీ బ్యాక్టీరియా కొత్త శక్తితో దాడి చేస్తోంది. మందులకు లొంగని ఎండీఆర్ టీబీ విస్తరిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్న రోగుల్లో నాలుగుశాతం మంది, ప్రైవేటు ఆస్పత్రులకు వస్తున్న వాళ్లలో 12 శాతంమంది ఎండీఆర్ టీబీతో సతమతమవుతున్నారు. టీబీ బ్యాక్టీరి యా నిరోధక శక్తిని పెంచుకుని జనంపై దాడి చేస్తోంది. మందులకూ లొంగని స్థాయిలో శక్తివంతంగా మారుతోంది. టీబీని నియంత్రించ డానికి పన్నెండు రకాల మందులను ఉపయోగిస్తామనీ, అయితే కొన్నిసార్లు ఏ మందుకూ బ్యాక్టీరియా లొంగడంలేదని డాక్టర్లు అంటున్నారు.

చెస్ట్ ఆస్పత్రికి రోగుల తాకిడి

చెస్ట్ ఆస్పత్రిలో ప్రతి సంవత్సరం నాలుగు వేల మంది వరకు క్షయ బాధితులు ఇన్‌పేషెంట్లుగా చేరుతున్నారు. ఆస్పత్రిలో ప్రస్తుతం 250 పడకలున్నాయి. వాటిలో 60 శాతానికిపైగా టీబీ రోగులే ఉంటున్నారు. వాటిలోనూ ఎండీఆర్ టీబీ కేసులే ఎక్కువగా ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. చెస్ట్ ఆస్పత్రికి ఏడాదిలో ఓపీ విభాగంలో 30 వేల వరకు కేసులు నమోదవుతున్నాయి. యేటా 16 వేల కొత్త కేసులు వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు.

డాట్, డాట్ ప్లస్ ద్వారా మందులు

సాధారణ టీబీ రోగులకు డాట్ కేంద్రం ద్వారా ఉచితంగా మందుల పంపిణీ పంపిణీ చేస్తారు. వాటిని ఎలా వేసుకోవాలో డాట్ నిర్వాహకులు వివరిస్తారు. రోగులు ఆరు నెలల వరకు తప్పనిసరిగా మందులు వేసుకోవాలి. డాట్ ప్లస్‌లో ఎండీఆర్ టీబీ రోగులకు మందులు పంపిణీ చేస్తారు. వీళు ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు మందులు వాడాల్సి ఉంటుంది. డాట్ ప్లస్‌లో 2 లక్షల రూపా యలకు పైగా విలువైన మందులను అందజేస్తారు. ఎవరికైనా టీబీ ఉందన్న అనుమానం ఉంటే తెమడ, రక్త పరీక్షలు చేయించు కోవాలి. ఆ తర్వాత టీబీ కల్చర్ పరీక్ష చేయించుకోవాలి. ఆరు వారాల్లో ఆ నివేదిక వస్తుంది. వేగంగా విషయం తెలియాలంటే టీబీ గోల్డ్ టెస్టు చేయిం చుకోవాలి.



వ్యాధి పెరగడానికి కారణాలు

మొదటి సారి వచ్చిన టీబీకి సరైన చికిత్సలు చేయించుకోకపోవడం
మందులను సక్రమంగా వాడకపోవడం.
వైద్యులు కూడా రోగికి మెరుగైన వైద్యం అందించకపోవడం.
వైద్యులు సూచించిన పౌష్టికాహారం తీసుకోకపోవడం
తరుచూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించకపోవడం
వ్యాధి కాస్త తగ్గగానే నిర్లక్ష్యంగా వ్యవహరించడం.
ఖరీదైన మందులను వాడకపోవడం.
షుగర్, హెచ్ఐవీ, కేన్సర్ రోగులకు, స్టెరాయిడ్ వాడుతున్న వారికీ టీబీ వచ్చే అవకాశం ఉంది.

క్షయ కేసులు పెరుగుతున్నాయి

తొమ్మిదేళ్ల క్రితం టీబీ నామమాత్రంగా ఉండేది. ఇప్పుడు మల్టీడ్రగ్ క్షయ పెరిగింది. రోగులకు ఫస్ట్‌లైన్, సెకండ్ లైన్ మందులు ఇస్తాం. ఫస్ట్‌లైన్ మందులను ఆరునెలలు క్రమం తప్పకుండా వినియోగిస్తే పూర్తిగా తగ్గిపోతోంది. చాలా మంది మందులు సరిగ్గా తీసుకోవడంలేదు. మురికివాడలు, బస్తీల్లో టీబీ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. మధుమేహం, హెచ్ఐవీ రోగుల్లో టీబీ ఎక్కువగా కనిపిస్తోంది. 25 మంది మధుమేహ బాధితుల్లో అయిదారుగురికి టీబీ వచ్చే ముప్పు ఉంది.

- డాక్టర్ మతీనుద్దీన్, సీనియర్ పల్మనాలజిస్టు, సన్‌షైన్ ఆస్పత్రి

జాగ్రత్తలతో క్షయకు చెక్

కొద్దిపాటి జాగ్రత్తలతో వ్యాధి సోకుండా చూసుకోవచ్చు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలు, పెద్దవాళ్లకు ఈ జబ్బు వచ్చే ముప్పు ఉంది. వ్యాధి సోకినా ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త పడొచ్చు. క్షయ రోగి ద్వారా 15 నుంచి 20 మందికి జబ్బు వ్యాపించే అకాశముంది. రోగిని విడిగా వేరే గదిలో ఉంచి వైద్యం అందించాలి. పౌష్టికాహారం ఇవ్వాలి. రోజూ మందులు వేసుకునేలా చూడాలి.

# సినిమాస్కోప్

## ఆచార్య సెట్లో మెగాపవర్ సర్ప్రైజ్



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో ఆచార్య శరవేగంగా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. మహమ్మారీ బ్రేకుల నడుమ ఆలస్యంగా మొదలవ్వడంతో కొరటాల రెట్టించిన కసితో పని చేస్తున్నారు. చిరంజీవి-కాజల్ జంట సహా కీలక తారాగణంపై చిత్రీకరణ సాగిస్తున్నారు. ఇటీవలే సెట్లోకి కాజల్ హబ్బీ గౌతమ్ కిచ్లు విచ్చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి అండ్ టీమ్ గ్రీట్ అండ్ మీట్ అంతర్జాలంలో వైరల్ అయ్యింది. తాజాగా ఆచార్య సెట్లోకి అనుకోని అతిథి వచ్చి సర్ ప్రైజ్ చేశారు. ఇంతకీ ఎవరా అతిథి? అంటే .. రామ్ చరణ్. ఆచార్యలో 40 నిమిషాల నిడివితో కీలక పాత్రలో నటించి ట్రీటివ్వనున్న చెర్రీ అప్పుడే షూటింగుకి జాయినయ్యారా? అన్నది సస్పెన్స్ ఇంకా. నిజానికి ఆర్.ఆర్.ఆర్ లో తన పార్ట్ పూర్తి చేయకుండా చెర్రీ జాయినయ్యే సీన్ అయితే లేదు. అయితే ఇప్పుడిలా నిర్మాత హోదాలోనే చరణ్ ఆచార్య సెట్స్ కి విచ్చేశారని భావించాల్సి ఉంటుంది. అయినా చిత్ర నిర్మాతను సెట్స్ లోకి రానివ్వరా? ప్రస్తుతం చరణ్ సరసన నాయికను ఫైనల్ చేయాల్సి ఉండగా నిర్మాతలు ఆ పనిలోనూ బిజీగా ఉన్నారు. పూజా హెగ్డేని ఆల్మోస్ట్ ఖాయం చేశారన్న గుసగుసలు తాజాగా తెరపైకి వచ్చాయి. కాస్త ఆగితే అధికారిక ప్రకటన వెలువడుతుందేమో.

## ప్రపంచంలో మిగిలిన మగాళ్లు మనం ఇద్దరమే : మహేష్ - రణ్ వీర్



'ప్రపంచంలో చివరగా మగాళ్లం మనమిద్దరమే ఉన్నామనుకుంటా..' అని రణ్ వీర్ సింగ్ అడగ్గా.. 'ఇంకెవరైనా ఉంటే.. అక్కడే ఉంటారు.' అంటూ ఆన్సర్ ఇచ్చాడు మహేష్ బాబు. వీరిద్దరూ కలిసి థమ్స్ అప్ యాడ్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ యాడ్ కు సంబంధించిన ఓ బిట్ ను తన ట్విట్టర్ అకౌంట్ లో పోస్టు చేశాడు ప్రిన్స్. ఈ సీన్ లో పూర్తిగా ధ్వంసమైన నగరాన్ని చూపించారు. అప్పటికే పోరాటంలో పాల్గొని శత్రువులను మట్టి కరిపించిన వీరుల్లా కనిపించారు మహేష్ రణ్ వీర్. ఈ సందర్భంగా ఓ బిల్డింగ్ నుంచి నగరాన్ని చూస్తున్న రణ్ వీర్.. 'ప్రపంచంలో చివరగా మగాళ్లం మనమిద్దరమే ఉన్నామనుకుంటా..' అని ప్రశ్నిస్తాడు. వెనక నుంచి వచ్చిన మహేష్ బైనాక్యులర్ ద్వారా నగరాన్ని చూస్తూ.. 'ఇంకెవరైనా ఉంటే.. అక్కడే ఉంటారు.' అంటూ ఆన్సర్ ఇస్తాడు. ఎదురుగా చూస్తే.. థమ్స్ అప్ కూల్ డ్రింక్ లోగో కనిపిస్తూ ఉంటుంది. ఈ వీడియోను షేర్ చేసిన మహేష్.. 'సమ్ థింగ్ హ్యూజ్ ఈజ్ కమింగ్ యువర్ వే' అని ట్వీట్ చేశారు. ఈ యాడ్ మొత్తం మధ్యాహ్నం మూడు గంటలకు రిలీజ్ కాబోతోందని చెప్తూ.. 'చెక్ ఔట్ 3 పిఎం' అని థమ్స్ అప్ అఫిషియల్ అకౌంట్ ను ట్యాగ్ చేశారు.

## పుష్ప ఛేజింగ్ సీన్స్ కోసం హైదరాబాద్ టు అరకు




టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ల కాంబినేషన్ లో రూపొందుతున్న పుష్ప సినిమా చిత్రీకరణ మరో షెడ్యూల్ పూర్తి అయ్యింది. నిన్న మొన్నటి వరకు హైదరాబాద్ లో కీలక సన్నివేశాల చిత్రీరణ జరిగింది. ఇప్పుడు సినిమా తదుపరి షెడ్యూల్ ను అరకుకు షిఫ్ట్ చేయబోతున్నారట. కొన్ని ఛేజింగ్ సీన్స్ ను చిత్రీకరించడం కోసం అరకు వెళ్తున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. రెడ్ శాండిల్ ను స్మగ్లింగ్ చేస్తున్న ముఠాకు పోలీసులకు మధ్య జరిగే ఛేజింగ్ సీన్ లను అరకులో అయితే చాలా ఎఫెక్టివ్ గా చిత్రీకరించే వీలు ఉంటుందని దర్శకుడు సుకుమార్ అక్కడకు వెళ్లే ప్లాన్ చేశాడని అంటున్నారు. పుష్ప సినిమా షూటింగ్ లో రష్మిక జాయిన్ అయ్యే సమయం వచ్చిందట. ఆమె మరి కొన్ని రోజుల్లో ఆమె చిత్రీకరణలో పాల్గొనబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో దర్శకుడు సుకుమార్ ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకుని చేస్తున్నాడు. సుకుమార్ కు ఆస్థాన సంగీత దర్శకుడిగా పేరు దక్కించుకున్న దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు. అల్లు అర్జున్ కోసం అదిరిపోయే పాటలను దేవి ఇస్తున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. దేవి సుకుమార్ ల కాంబోలో ప్రతి సారి ఐటెం సాంగ్ అదిరి పోతుంది. కనుక ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉంటుందని అంటున్నారు.

## సౌత్ అందాల తార నయనతార ఆస్తుల విలువ ఎంత?

అందాల నయనతార దక్షిణాది చిత్ర పరిశ్రమలోనే నంబర్ వన్ స్టార్ గా ఎదిగి రెండు దశాబ్దాల కెరీర్ లో ఇప్పటికీ టాప్ స్లాట్ లో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ భామ ఈ రెండు దశాబ్దాల కెరీర్ లో సంపాదించినది ఎంత? తన ఆస్తి విలువ ఎంత? ఏఏ కార్లు వాడుతుంది? అన్నది ఆరా తీస్తే.. తన పేరిట ఉన్న అన్ని ఆస్తులు కార్లు విలువ కలిపి 100 కోట్ల ఆస్తి కలిగి ఉంటుందని ఓ అంచనా. ఒక్కో సినిమాకి 5-8 కోట్ల పారితోషికం అందుకుంటూ ఏడాదికి మూడు నాలుగ సినిమాల్లో నటిస్తూ 17ఏళ్ల ప్రయాణంలో భారీగా ఆర్జించారన్నది ఓ అంచనా. వాణిజ్య ప్రకటనలతో ఆరంభం ఆర్జించినా ఇటీవల ఈ విషయంలో కాస్త స్పీడ్ తగ్గించడంతో ఆ ఆదాయం తగ్గింది. అయితే తనకు కొన్ని ఫిక్స్ డ్ అస్సెట్స్ కూడా ఎంతో విలువైనవి ఉన్నాయి. ఖరీదైన కార్లు ఇంట్లో ఉన్నాయి. నయనతారగా ప్రసిద్ధి చెందిన డయానా మరియం కురియన్ తనదైన బహుముఖ ప్రజ్ఞతో దక్షిణాది చిత్ర పరిశ్రమను ఏల్తోంది. 2018 లో మొత్తం రూ .15 కోట్ల సంపాదనతో ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ 100 జాబితాలో చోటు దక్కించుకున్న నయన్ గత 17 ఏళ్లలో 75 కి పైగా చిత్రాల్లో నటించింది. 2003 లో జయరామ్ తో కలిసి మలయాళ చిత్రం మనస్సినక్కరేతో ఆమె తొలిసారి నాయికగా అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళంతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలోనూ అగ్ర నాయికగా ఎదిగింది. నయనతార కన్నడలో సూపర్ సినిమా తో తొలిసారిగా అడుగుపెట్టింది అది ఆమె ఏకైక శాండల్ వుడ్ చిత్రంగా ఉంది. ప్రతి హిట్ చిత్రంతో అభిమానులు నయనతారను లేడీ సూపర్ స్టార్ లేదా చిత్ర పరిశ్రమ



తలైవి(నాయకురాలు) అని పొగడ్తలు కురిపిస్తున్నారు. నయన్ ఆన్-స్క్రీన్ వ్యవహారం లేదా ఆఫ్-స్క్రీన్ కట్టుబాట్ల రూపంలోనూ నయనతార నిరంతరం వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. 2019 నివేదిక ప్రకారం నయనతార నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్లు అని వెల్లడైంది. తమిళ చిత్ర పరిశ్రమలోనే గాక సౌత్ లోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా నయన్ పేరు మార్మోగుతోంది. నయనతార తన స్వగ్రామమైన కేరళలో ఒక ఫాన్సీ ఇల్లు కలిగి ఉంది. చిత్రాలు నెట్ లో ఎప్పుడూ కనిపించలేదు. టాప్ లానెట్ లోని ఒక నివేదిక ప్రకారం.. నయనతార కేరళలోని ఒక బంగ్లా యజమాని మాత్రమే కాదు.. ఇటీవల చెన్నైలో ఒక ఖరీదైన అపార్ట్ మెంట్ ను కొనుగోలు చేసింది. కార్ల విషయానికి వస్తే.. నయనతార ఖరీదైన %దీవీఔ శ%5 యజమాని. ఈ స్వాంకీ కార్ ధర 75.21 లక్షలు. నయనతారకు ఆడి క్యూ 7 కూడా ఉంది. ఈ రోడ్ రేంజర్ అంచనా వ్యయం సుమారు రూ .80 లక్షలు. వ్యక్తిగతంగా శింబుతో లవ్వాయణం బ్రేకప్.. ఆపై కొరియోగ్రాఫర్ ప్రభుదేవాతో విడిపోయిన తరువాత దర్శకుడు విఘ్నేష్ శివన్ తో మూడోసారి ప్రేమలో పడ్డారు. ప్రస్తుతం ఈ జంట సహజీవనం హాట్ టాపిక్ గా మారుతోంది. వీరిద్దరూ తరచూ విమానాశ్రయాలలో కనిపిస్తారు. పండుగలు పుట్టినరోజులను ఒకరి కుటుంబాలతో జరుపుకుంటారు. విహారయాత్రకు అన్యదేశ గమ్యస్థానాలకు వెళతారు. ప్రస్తుతం విఘ్నేష్ తెరకెక్కిస్తున్న కాతువాకుల రెండు కాదల్ చిత్రీకరణలో ఉంది. ఇందులో సమంతా అక్కినేని -విజయ్ సేతుపతి కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నయనతార తన తదుపరి చిత్రం అన్నాథే చిత్రీకరణను తిరిగి ప్రారంభించగా చిత్రబృందంలో ఎనిమిది మందికి కోవిడ్ సోకడం కలకలం రేపింది. ఇందులో రజనీకాంత్- కీర్తి సురేష్ - ప్రకాష్ రాజ్ -జాకీ ష్రాఫ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రజనీకి కోవిడ్ పరీక్షలు జరిపినా ఆయన ఈ గండం నుంచి గట్టెక్కారన్న వార్త అభిమానుల్ని కుదుటపరిచింది.

## నేను ఇంట్లో లేను ఎవరు రావద్దు



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది ఆయన ఇంటి వద్దకు వేలాది మంది అభిమానులు తరలి వస్తూ ఉంటారు. వారికి కనిపించి వారితో కొద్ది సమయం సల్మాన్ గడుపుతూ ఉంటాడు. కాని ఈసారి అలాంటి పరిస్థితులు లేవు. తాను అపార్ట్ మెంట్ లో లేను మీరు ఎవరు కూడా ఇంటికి రావద్దంటూ సల్మాన్ ఖాన్ అభిమానులకు సందేశాన్ని ఇచ్చాడు. ఈ సమయంలో ప్రతి ఒక్కరు సామాజిక దూరం పాటించడంతో పాటు మాస్క్ మరియు శానిటైజర్స్ ను తప్పనిసరిగా వినియోగించాలంటూ సూచించాడు. కరోనా స్ట్రెయిన్ కారణంగా జనాలు మరింత జాగ్రత్తలు పాటించాలంటూ సల్మాన్ ఖాన్ పేర్కొన్నాడు. సల్మాన్ ఖాన్ ను ఈసారి చూడలేక పోతున్నందుకు అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో సల్మాన్ ఖాన్ కు లక్షల మంది పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ రెండు మూడు సినిమాలను లైన్‌లో ఉంచాడు. వచ్చే ఏడాది కనీసం రెండు సినిమా లను అయినా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆ సమయంలో సల్మాన్ ఖాన్ షూటింగ్ లతో బిజీగా ఉన్నాడు. మరో వైపు బిగ్ బాస్ షూటింగ్ లో కూడా సల్మాన్ పాల్గొంటున్నాడు.

## సోహెల్ కు బిబి రెమ్యూనరేషన్ కూడా బాగానే ముట్టిందట



తెలుగు బిగ్ బాస్ నాలుగు సీజన్ లలో లక్కీ కంటెస్టెంట్ అంటే సోహెల్ అనడంలో సందేహ లేదు. ఎందుకంటే ఆయన నిలిచింది మూడవ స్థానంలో అయినా కూడా పాతిక లక్షల ప్రైజ్ మనీని దక్కించుకున్నాడు. దాంతో పాటు నాగార్జున మరియు చిరంజీవిల నుండి కూడా 20 లక్షల రూపాయలను బహుమానంగా అందుకున్నాడు. అవి ఆయనకు రాకున్నా ఆయన వల్లే అనాధ ఆశ్రమంకు మరియు మెమబూబ్ కు వచ్చాయి. కనుక ఆ డబ్బు ఆయన ఖాతాలోకి వస్తుంది. అంటే మొత్తంగా 45 లక్షల రూపాయలు అందాయి అంటున్నారు. ఇదే సమయంలో సోహెల్ సినిమాలో నటిస్తానంటూ చిరు చెప్పడం.. బ్రహ్మానందం మాట్లాడటం ఇక ప్రత్యేకంగా చిరంజీవి ఇంటి నుండి బిర్యానీ కూడా రావడం చర్చనీయాంశం అయ్యింది. ఇక ఇతర కంటెస్టెంట్స్ తో పోల్చితే సోహెల్ పారితోషికం విషయంలో కూడా చాలా లాభపడ్డాడు అంటున్నారు. సోహెల్ కు వారంకు దాదాపుగా రూ. 1.75 లక్షలు ముట్టినట్లుగా చెబుతున్నారు. దాంతో పారితోషికంగా పాతిక లక్షలకు ఎక్కువే సోహెల్ దక్కంచుకున్నాడు. మొత్తానికి ఈ నాలుగు సీజన్ ల్లో సోహెల్ లక్కీ కంటెస్టెంట్ గా నిలిచాడు. విన్నర్ కంటే ఎక్కువగానే దక్కించుకున్న సోహెల్ ముఖ్యంగా ప్రేక్షకుల్లో మంచి ఫేమ్ ను దక్కించుకున్నాడు. అన్ని వర్గాల వారిని సోహెల్ ఆకట్టుకున్నాడు. మన కుర్రాడు అన్నట్లుగా చాలా మంది ఆయన్ను ఓన్ చేసుకున్నారు.

## ఎన్నికలకు ముందే పవన్‌తో పూరి అవినీతిపై సినిమా




పవన్ కళ్యాణ్ ఈమధ్య కాలంలో వరుసగా సినిమాలకు కమిట్ అవుతున్నాడు. అన్ని అనుకున్న ట్లుగా జరిగి ఉంటే ఈ ఏడాది పవన్ నుండి కనీసం రెండు సినిమాలు అయినా వచ్చేవి. వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలు వచ్చేవి. కాని కరోనా మొత్తం ప్లానింగ్ ను తలకిందులు చేసింది. అయినా కూడా ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎక్కువ సమయం వృదా చేయకుండా స్పీడ్ గా పవన్ సినిమాలు చేయాలని భావిస్తున్నాడు. అందుకు గాను ఇప్పటికే నాలుగు అయిదు సినిమాలకు ఓకే చెప్పాడు. ఈ సమయంలోనే పూరితో ఒక సినిమాను బండ్ల నిర్మాణంలో పవన్ చేస్తాడనే వార్తలు వస్తున్నాయి. ఇండస్ట్రీ వర్గాలు మరియు మీడియా సర్కిల్స్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం పవన్ హీరోగా పూరి దర్శకత్వంలో సినిమా ఉంటుందని అంటున్నారు. అది అవినీతిపై పోరాడే ఒక వ్యక్తి కథగా ఉంటుందని సమాచారం. ఇప్పటికే స్టోరీ లైన్ సిద్దంగా ఉందని త్వరలోనే పూర్తి కథను సిద్దం చేసి వచ్చే ఏడాది చివరి వరకు పవన్ తో సినిమాను మొదలు పెట్టేందుకు పూరి సిద్దం అవుతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం వకీల్ సాబ్ చేస్తున్న పవన్ ఆ వెంటనే అయ్యప్పనుమ్ కోషియుమ్ సినిమా రీమేక్ ను ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో సినిమాను చేయబోతున్నాడు. హరీష్ శంకర్ సురేందర్ రెడ్డిలు కూడా లైన్ లో ఉన్నారు. ఆ తర్వాత పూరి కూడా పవన్ జాబితాలో చేరే అవకాశం ఉందంటున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989